జనవరి2009

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక



## రక్షణ యెహోవాది
## నీ ప్రజలమీదికి
## నీ ఆశీర్వాదము వచ్చును గాక!

కీర్తనలు 3 : 8

దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు నీ నోరు తెరువుము. సామెతలు 31.9

# లిటిల్ ఏంజల్స్ హోమ్

## (అనాధ, పేద పిల్లల ఆశ్రమము)

తండ్రిలేని వారియెడల వాత్సల్యము చూపువాడవు నీవే. హోషేయ 14.3



ఆచార్య ఆరార్కే, డా॥దేవ గార్లతో క్రిస్మస్ కొత్త బట్టలతో ఆనందిస్తొన్న బాలబాలికలు

శ్రేష్టమైన ఈ చిన్న పిల్లల పరిచర్య కోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్దనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్దించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే ఓ నెలకు వారికయ్యే ఖర్చు మీరు పంపవచ్చును. ప్రార్దించండి, ప్రభువును అడగండి. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి ఈ దివ్య సేవలోని ఆశీర్వాదాలు మీరూ అనుభవించండి..



వివరాలకు :

**డా॥దేవ**
**లిటిల్ ఏంజల్స్ హోమ్**
ఇ.యస్.ఐ.హాస్పిటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2456547, 9346616347

గమనిక: చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు SPANDANA పేరు మీద పంపాలి. మీ డబ్బు అందగానే మీకు ఉత్తరం రాస్తాము.

33
1976 - 2009
సంవత్సరాలుగా
దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu monthly since 33 years*

జనవరి 2009 | సంపుటి 33 | సంచిక 1

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు:
**ఆచార్య ఆరార్కే మూర్తి**

ప్రచురణకర్త, సంపాదకులు:
**డా॥ దేవసహాయం దండల**

సహకారం:
**పాస్టర్ పి. సురేశ్ బాబు**

సంపాదక వర్గం:
**బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ.కె.జాన్ మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్**

సహాయ సంపాదకులు:
**బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం**

## ఈ సంచికలో

| | |
|---|---|
| కొత్త సంవత్సరం | 6 |
| నూతన తీర్మానాలు | 8 |
| మోక్షప్రాప్తికై తపించు | 10 |
| రూపాంతరము | 13 |
| క్లుప్త ప్రసంగాలు | 15 |
| బైబిల్ లోని పేర్లు వాటి అర్థాలు | 19 |
| నూతన సంవత్సరం | 21 |
| పైకి చూస్తే | 23 |
| వివాహవేదిక | 24 |
| తప్పిపోయిన కుమారుడు | 25 |
| నిర్గమకాండం | 28 |
| సద్గురువు | 30 |

### చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.100 గానే ఉంచాము. వాస్తవానికి రెట్టింపు ఖర్చవుతుంది. పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన **SPANDANA** పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి. మీ కానుక అందిన వెంటనే స్పందన ఆఫీసు నుండి ఉత్తరం రాస్తాము.

**స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక**
51-4-12, ఇ.ఎస్.ఐ హాస్పటల్ రోడ్, గుణదల,
విజయవాడ - 520 004, ఫోన్ : 2456547,
E-mail: read_spandana@yahoo.com
spandana1976@gmail.com

Founder & Chief Editor : Acharya R.R.K.Murthy
Printed, Published and owned by
DEVASAHAYAM DANDALA
Printed at Spandana Offset Printers, Suryaraopet,
VJA-2. Ph:2430148, For Spandana Graphics &
Published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

## స్పందన కొత్త అడ్రసు

**ఆఫీసును దర్శించాలనుకునే వారికి సూచన**

విజయవాడ, గుణదల సెంటర్ నుండి పాత పంచాయితి ఆఫీసు సెంటర్‌కు వస్తే దేవాలయం ప్రక్కనే ప్రగతి నివాస్ అపార్ట్‌మెంట్స్‌లో మొదటి అంతస్థులో రెండో అపార్ట్‌మెంట్ (FF2).

**ఆఫీసు సమయం ఉ॥ 10 నుండి సా॥ 5 గం.**

ఫోన్ నంబరు.

**0866- 245 6547**

# స్పందన - ప్రతిస్పందన




### ఆనందం

ఆరార్కేమూర్తిగారికి వందనములు. స్పందన మాకు క్రమంగా అందుతుంది. దాన్ని చదువుట ద్వారా ఎంతో ఆనందాన్ని అనుభవిస్తున్నాము.

**యన్. లలితమ్మ, కర్నూలు**

### మంచి వర్తమానాలు

ప్రభువునందు దైవజనులు దేవసహాయం గారికి వందనములు. గత మూడు సం॥లనుండి మీ అమూల్యమైన స్పందన పత్రిక ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక మేలులు పొందుచున్నాము. ఆచార్య ఆరార్కేగారు, మీరు చక్కటి వర్తమానములు అందిస్తున్నందుకు వందనములు.

**ఐ. సుబ్బారావు, బిట్రగుంట**

### బాగుంది

ప్రతిదినము ఆరార్కేమూర్తిగారి దైవసందేశం శుభవార్త ఛానెల్ ద్వారా వింటున్నాము. దైవకృపను బట్టి మీరిచ్చే సందేశం మా ఆత్మీయ జీవితానికి ఎంతో మేలుకరంగా ఉంటుంది. నా కుమార్తె సుఖప్రసవం కొరకు ప్రార్థించగలరు.

**మేరిజమున, విశాఖపట్నం.**

### ఆదరణ

దైవజనులైన ఆరార్కేమూర్తిగారికి, దేవసహాయంగారికి మా వందనములు. స్పందన పత్రిక చాలా బాగుంది. మాకేంతో ఆదరణ నిస్తుంది. మా ఆత్మీయ ఎదుగుదలకు కూడా ఉపయోగపడుతుంది.

**యన్. శాంతిశ్రీ, పామర్రు**

### ఉజ్జీవం

స్పందన పత్రిక సంపాదకులు, ఆరార్కేమూర్తిగారికి, దేవసహాయంగారికి నా హృదయపూర్వక వందనములు. మీ పరిచర్యలు, మీరు అందించుచున్న ఆధ్యాత్మిక బైబిలు సందేశములు మాకెంతో ఆత్మీయుజ్జీవమునిచ్చుచున్నవి. పత్రికలో మీరు ఇతర దేశములలో జరిగించిన పరిచర్య వివరములు చదివి ఆనందించుచున్నాము.

**జె. ప్రసాదరావు, గోకవరం**

### మాట్లాడినట్టు

మీ సందేశాలు చాలా బాగుంటాయి. వాటి వల్ల మేము ఎన్నో మేలులు, ఆశీర్వాదలు పొందుతున్నాము. వ్యాసాలు చదువుతుంటే మీతో మాట్లాడినట్టే ఉంటుంది. మా అడ్రస్సుకు స్పందన పంపగలరు.

**శ్రీమతి సలోమి, పులివెందుల**

### బలము

దైవజనులైన స్పందన సంపాదకులకు వందనములు. ప్రతినెల పత్రిక మాకు అందుతున్నది. మేము చదివి ఆధ్యాత్మిక బలము, ఆదరణ పొందుతున్నాము.

**జెస్సి రాజేశ్వరి, రామచంద్రపురం**

### దీవెన

క్రీస్తునందు దైవజనులకు వందనములు. అయ్యా స్పందన అనే మీ టి.వి. కార్యక్రమమును చూచుచున్నాము. మాకు చాలా దీవెనకరంగా ఉన్నాయి. మీ మాస పత్రిక కూడా ఎంతో మేలుకరంగా ఉంటుందని ఆశిస్తున్నాం. గనుక మాకు మీ పత్రికను పంపించగలరు.

**బండ్ల నరసయ్య, దాచెపల్లి మండలం**

### వందనాలు

అయ్యా మీరు పంపుచున్న స్పందన పత్రిక మాకు ప్రతి నెల అందుచున్నది. ప్రతినెల మేము పత్రిక ద్వారా ఎన్నో మేలులు ఆధ్యాత్మిక బలమును పొందుచున్నాము. దైవజనులకు ప్రత్యేకమైన వందనములు తెలియపరచుకుంటున్నాము.

**జెస్సీ రాజేశ్వరి, రామచంద్రపురం**

# సంపాదకీయం

కొత్త సంవత్సరంలోకి ప్రవేశించిన మా పాఠకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. 2కొరింథి 5:17 మనం మరిచిపోలేము. క్రీస్తునందున్న ప్రతి వ్యక్తి నూతన సృష్టి. కొత్తదనంతో పాతదాన్ని కాదని ఒక నూతన దృక్పథంతో విశ్వాసులు ముందడుగు వేస్తారు. ఫిలిప్పీ 4:4 ఎల్లప్పుడు ప్రభువునందు ఆనందించండి అనే హెచ్చరిక విశ్వాసులను నూతన పరుస్తుంది. ఏ రోజుకారోజు ఉత్సహించడానికి మనలను ఆయుత్తపరుస్తుంది. కొత్తదనం మార్పును సూచిస్తుంది. పాతది గతించడం దాని స్థానంలో కొత్తది రావడం ఇది దినదినము జరిగే ప్రక్రియ. క్రీస్తును నమ్ముకున్నప్పటి నుండి మార్పు మొదలవుతుంది. ఆ మార్పు దినదినము మనలను మారుస్తూనే ఉంటుంది. కొత్తదనం అనేది ముందున్నది. మనం రాబోయే పరలోకపు కొత్తదనానికి ఇక్కడ నూతనపరచబడుతూ ఉండాలి. పంట కోసేవారు సంతోషంగా పాటలు పాడతారు. కాని ఆ పంటకోసం వారు ఎంతో శ్రమపడి, సిద్ధపడి ఉంటారు. సంతోషగానాల సందడిలో మన అంతరంగం పులకిస్తుంది. ఎస్తేరు 9:22 లో "విందు చేసికొనుచు సంతోషంగానుండి ఒకరికొకరు బహుమానములను, దరిద్రులకు కానుకలను, పంపతగిన దినములనియు వారికి స్థిరపరచెను." కొత్త భూమి, కొత్త ఆకాశం దేవుడు సృష్టించి మనకిస్తాడు. అవి లయం కావు. నూతన యెరూషలేము. ఆమె పెండ్లి కుమార్తె. తన భర్త కోసం అలంకృతమై తన భర్త కోసం దిగి వస్తుంది. మనలో ప్రతి ఒక్కరికి ఒక కొత్త పేరు వస్తుంది. మనం దేవునికి ఒక కొత్త పాట పాడుతాము. నూతనంగా జన్మించిన వారి పేర్లు పరలోకంలో జీవగ్రంథంలో రాయబడి ఉన్నాయి. దేవుడు మనతో చేసుకున్న కొత్త నిబంధన ఇది యేసుక్రీస్తుతో సారూప్య స్థితి పొందుతాము. సైతానును మన పాదాల కింద చితగ్గొట్టిస్తాడు, దేవుడు. ఈ నిబంధన యేసుక్రీస్తు రక్తంతో సంతకం చేయబడింది. రక్తప్రోక్షణ నిబంధన.

మనమంతా కొత్త నిబంధన యాజకులం.

పైనున్న యెరూషలేము పునాదులు గల పట్టణం. దాని నిర్మాత, శిల్పి దేవుడే. అది స్వతంత్రమైనది. అది మనకు తల్లిలాంటిది. మనం నిత్యత్వంలో ఉండబోయే పట్టణం అదే. దాని కోసం ఎదురుచూస్తున్నాము. పరమదేవుడు మన దేవుడు, నా దేవుడు. మహాదేవుడు పరాక్రమవంతుడు. ఆ దేవుడు మనకందరికి నూతన యెరుషలేము, నూతన సంతోషము దయచేయును గాక! దైవాశీస్సులు.

క్రీస్తునందు భవదీయుడు - ఆరార్కె

# మనలో మాట...

క్రీస్తునందు ప్రియపాఠకులకు,

నూతన సంవత్సర శుభాకాంక్షలు.

కొత్త సంవత్సరం మొదటి వారంలో పత్రిక మీ చేతుల్లో ఉంటుందని నమ్ముతున్నాను. ఈ నూతన సంవత్సరంలో ప్రభువునందు మీరు బలవంతులైయుండాలనే ఆశతో, భారంతో ప్రార్ధనాపూర్వకంగా ఈ సంచికను విడుదల చేస్తున్నాము. దేవుని అపారకృపను బట్టి మీరు మొదటి పేజీలోని లోగోలో చూస్తున్నట్టు మన పత్రిక స్పందన కూడా 33 వ ఏట అడుగిడింది. పత్రిక స్థాపనలో దైవజనులకు దేవుడిచ్చిన దర్శనం నెరవేరుతోంది. ప్రభువు రాకడ పర్యంతమూ పత్రిక అనేకులకు ఆశీర్వాద కారణంగాను, యేసు క్రీస్తు వస్త్రపు చెంగై అనేకమందిని స్పృశించి బాగు చేయాలని మీ నిత్య ప్రార్ధనలూ, సహాకారమూ కోరుతున్నాము.

వాక్యము సెలవిచ్చే ప్రకారము ఇవి నిజంగానే చెడ్డ దినములు. ఎక్కడ చూచినా పరిస్థితులు మనుష్యులను భయభ్రాంతులను చేస్తున్నాయి. కరువు, ఆర్ధికలోటు సంపన్న దేశాలలో సహితం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. కేవలం దేవుని బిడ్డలయిన వారు మాత్రమే ప్రశాంతంగా, ఆ ప్రభువిచ్చే నిజమైన శాంతిని అనుభవిస్తున్నారు తప్ప లోకస్తుల పరిస్థితి చాలా భయానకంగానే ఉంది. యోహాను 14.27 లోని బంగారు బైబిలు వచనాన్ని మరోసారి జ్ఞాపకం చేసుకొందామా? **"నా శాంతినే మీకు ప్రసాదిస్తున్నాను. మీ హృదయాలను కలవర పడనియ్యకండి"** అని మన ప్రభువు మనకు అభయమిస్తున్నాడు. అమెరికాలోకూడా పరిస్థితులు మారిపోతున్నాయి. ఇంతదనుకా అమెరికా క్రైస్తవ దేశం అని పిలువబడింది. అంటే క్రైస్తవ సాక్ష్యం కలిగిన దేశం అని. అయితే ప్రస్తుత ప్రెసిడెంట్ ఒబామా ఆ మాటకు ఒప్పుకోవటం లేదు. ఎన్నికల ప్రచారంలో వారు చెప్పిన ఒక మాట మీ దృష్టికి తెస్తాను. "అమెరికా ఇంకెంత మాత్రమూ క్రైస్తవదేశం కాదు. ఇది హిందూ దేశం, ముస్లిముల దేశం, యూదుల దేశం. ఇది అందరికీ చెందింది" అన్నాడు. అందరికీ చెందిన దేశం అనటంలో సమస్యలేదు కాని క్రైస్తవ దేశం కాదు అనటంలోని అసలు సమస్య ఉంది. దేవుని సేవకులయిన పాస్టర్లు, విశ్వాసులు "దేవుడు మా దేశానికి తీర్పుతీరుస్తున్నాడు", అని చెప్పి వాపోతున్నారు. నా స్నేహితుడయిన పాస్టరు ఒకాయన "ఇంతకాలం మేము వచ్చి మీకు సువార్త ప్రకటించాము, ఇక ఇండియా దేశం నుండి మీరు వచ్చి మా వారికి సువార్త ప్రకటించాలి", అని భారభరిత హృదయంతో అంటాడు. అమెరికాలో కరువు ప్రభావాన్ని గురించి ఓ మాట మీకు చెబుతాను. గతంలో అమెరికాలో స్థానికంగా డొమెస్టిక్ ఫ్లైట్స్‌లో ప్రయాణించేటప్పుడు లగేజిని ఉచితంగా తీసుకునే వారు. ఇప్పుడు ప్రతి బ్యాగుకు డబ్బు కట్టాలి. మొదటి బ్యాగుకు రు.750లు అయితే రెండో బ్యాగ్‌కు రు.1250లు. ఇది చిన్ని ఉదాహరణ మాత్రమే. ఆ మధ్య నేను దైవజనులు ఆరార్కే గారు హైదరాబాద్‌నుండి చెన్నైకు కింగ్‌ఫిషర్స్ విమానంలో వెళ్లాము. మేము విమానం ఎక్కిన దగ్గరనుండి తినటానికి మాకు తిండి పెడుతూనే ఉన్నారు. వారు మాకిచ్చిన ఆ మంచి, రుచిగల భోజనం ముగించేలోపే చెన్నై రానే వచ్చింది. అలాంటి మంచి పరిస్థితులు ఇప్పుడు అమెరికాలో కనపడటం లేదు. విమానాశ్రయాల్లో అడుగడుగునా తనిఖీలే! భయం భయంగా జనాలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇదంతా ఎందుకు రాస్తున్నానంటే ఈ దేశం కోసం మనం ఎక్కువగా ప్రార్థించాలి. ప్రపంచ మంతటికీ సువార్తను ప్రకటించిన దేశం ఇలా అయిపోవటం ఆశ్చర్యమూ, విచారమూ కలిగిస్తుంది. వాషింగ్‌టన్ డి.సిలో ఒక రోడ్‌లో ప్రయాణిస్తూ ఉంటే మసీదు, గుడి, సిక్కుల గురుద్వారము ఇలా ఇతర దేశాల మతాల దేవాలయాలు అనేకం ఆ రోడ్ అంతటిలో కనిపించాయి. నేను ఒకింత విస్తుపోయాను. ప్రియ పాఠకులారా ప్రార్థిద్దాం. మన ప్రియ సోదరసోదరీలు తిరిగి ప్రభువు వైపుకు తిరిగితే ప్రభువు వారిని కరుణించి వారి దేశాన్ని స్వస్థపరుస్తాడు.

ఆచార్య ఆరార్కే గారికి తెలిసిన మిషనరీ ఒకాయన పిల్లాడి చదువుల కోసం ఫీజులు కట్టడానికి కష్టంగా ఉందంటూ రాస్తూ, తన వద్దకు మమ్మును ఆహ్వానించలేక పోయినందుకు ఎంతో విచారిస్తున్నాను, అని రాశారు. ఎంత విచారకరమైన సంగతో చూడండి. మరో సోదరుడు ఏమన్నాడంటే 'కొద్దోగొప్పో ఇండియా దేశం నుండి వచ్చిన వారే బాగున్నారు.' ఎందుకంటే

మనవారు జాగ్రత్త కలిగి సంపాదించుకున్న దానిలోనుండి కొంత దాచుకుంటారు. అమెరికా దేశస్తులకు ఆ అలవాటు తక్కువ. వారికి కావాల్సినవన్నీ గవర్నమెంటు వారు అందిస్తారు కనుక దాచుకోవటం అంటే చాలా మందికి తెలియదు. సోమవారం నుండి శుక్రవారం వరకు కష్టపడి పనిచేస్తారు, సంపాదిస్తారు అదంతా శని, ఆది వారాలలో జల్సాలకోసం ఖర్చు చేస్తారు. వారికి నచ్చింది, మనసుకు తోచింది చేయటంలో ఏమాత్రం వెనుకాడరు.

ఆ మధ్య ప్రెసిడెంట్ జార్జిబుష్ మాట్లాడుతూ ఇండియానుండి వచ్చిన వారి పిల్లలు చదువుల్లో అందరికంటే ముందుంటారు, అని ప్రశంసించారు. ఆ మాట వినగానే నా హృదయంలోనుండి చిన్న ప్రార్థన ప్రభువుకు సమర్పించాను. ఈ దేశంలో ఉన్న మనవారు ఆ దేశస్థులకు సువార్తను ప్రకటించటంలో, ప్రభువును సేవించటంలో ముందున్నారు అని వినే రోజులు రావాలి.

మేము వెళ్లిన ప్రతిచోటా దైవజనులు ఆరార్కే గారి ప్రార్థన, సందేశం ఇదే. దేవుని బిడ్డలు ఉప్పలాంటి వారు, ఇతరుల జీవితాల్లోనికి ఉప్పలాగా ప్రవేశించాలి. తెలుగు వారి మధ్యన ఉన్న సంఘాలు ఎంతో చక్కగా ఉన్నాయి. దేవునికి స్తోత్రాలు. మరి కొన్ని చోట్ల కొన్ని సమస్యలు ఉన్నాయి. ఆ సంఘాల విషయమై మేము కన్నీటితో విజ్ఞాపన చేశాము. ఆరార్కే గారు ఎంతో హృదయవేదనతో దేవుని వాక్యాన్ని అందించారు.

మా అమెరికా ప్రయాణపు వివరాలు మరిన్ని త్వరలోనే మీకు అందజేస్తాము. విదేశాల నుండి రాగానే తీరికలేని సేవా కార్యక్రమాల్లో మునిగిపోయాము. ప్రయాణపు అలసట (జెట్‌లాగ్ అంటారు) తీరకముందే సంవత్సరపు చివరిరోజులు సేవ కోసం కొన్ని ప్రాంతాలు ప్రయాణించి ప్రియులను దర్శించాల్సి వచ్చింది. ప్రార్థించండి.

క్రిందున్న సేవాకార్యక్రమాలే గాక, కొత్త సంవత్సరంలో అనేకమైన కార్యక్రమాలు చేయాలని ప్రార్థిస్తున్నాము.

- **మారుమూల ప్రాంతాలలో సువార్త సభలు నిర్వహించటం**
- **గ్రామాలలో సేవచేసే వారికి ప్రత్యేక సెమినార్లు**
- **సంఘాలు లేని గ్రామాలలో సంఘాలు స్థాపించటం అవసరాన్ని బట్టి వారికి మందిరాలు నిర్మించటం**
- **పత్రిక, ఆధ్యాత్మిక గ్రంధాల ప్రచురణ**
- **అనాధ, పేద పిల్లల కోసం జరిగించే సేవ**
- **పేద, వృద్ధ వితంతువులకు కోసం జరిగించే సేవాకార్యక్రమాలు**
- **రేడియో, టివి పరిచర్య**

వీటన్నిటికోసం ప్రార్థించాలని, సహకరించాలని మా ప్రియపాఠకులను కోరుతున్నాము.

వందనములతో మీ సోదరుడు

దేవ దండల

## ఆరార్కేగారి స్వస్థలంలో ప్రార్థనా మందిరం

దైవజనులు ఆరార్కే గారి స్వస్థలం గుంటూరు జిల్లా గోవిందపురం అనే చిన్న గ్రామము. ఈ గ్రామంలో ఓ మందిరం నిర్మించాలని, ఓ బైబిలు స్కూలు, ఓ ఆశ్రమం నిర్మించాలని దైవజనుని హృదయంలో చాలా కాలంగా భారం ఉంది. ప్రార్థిస్తూ వున్నాము. మన సోదరులు కొందరు ముందుకు వచ్చి సేవలో కొంత సహకారం అందించారు. సోదరులు జోసెఫ్ గద్దం గారు, రెవ. హెరాల్డ్ గోనే వారు కుమారులు రమేశ్, రాజేశ్‌లు, కుమార్తె వాణి ఇంకా చాలా మంది చిన్న చిన్న కానుకలు ఇచ్చి సహకరించారు, ఈ వారంలోనే ఈ పని ప్రారంభిస్తున్నాము. ఇంకా కొందరు సహకరిస్తామని మాట ఇచ్చారు. మీరూ ప్రార్థించండి ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి ఈ ప్రత్యేకమైన సేవలో సహకరించండి.

## ఆరార్కే రచనల ప్రచురణ

బైబిల్లోని ప్రతివచనాన్ని దైవజనులు ఆరార్కేగారు వ్యాఖ్యానించి రేడియోలో భోదించిన సంగతి మనకందరికీ విధితమే! అయితే ఇప్పుడు మరో వ్యాఖ్యానం ప్రింటింగ్ కోసం సిద్ధంగా ఉన్నాయి. బైబిల్లోని 66 గ్రంధాలను "బైబిల్ డైజెస్ట్" అనే పేరు మీద ప్రచురించాలని ఆశించి తలస్తున్నాము. న్యూజెర్సీలోని యునైటెడ్ ఇవాంజలికల్ ఫెలోషిప్ సహకారంతో ఎంతో అభినంచదగింది. ప్రార్థించండి. సహకరించండి..

# కొత్త సంవత్సరం

ఆచార్య ఆరార్కే



**గతం** గతించింది. భవిష్యత్తు ప్రభువు చేతిలో ఉంది, వర్తమానమే దేవుడు మనకు బయలుపరచిన వాస్తవం. ఈ రోజు నీ విశ్వాసానికి పరీక్ష దినం. నిన్న, నేడు సదాకాలం యేసుప్రభువుకు ఒకటే. మనం కాలానికి స్థలానికి బందీలం. అయితే మారని ప్రభువు మనతో ఉన్నాడు. ఆధ్యాత్మికమై, అతీతమై, మనల్ను ఆయన పోలికకు మార్చే అద్భుతాలు. ఆయన మరణ పునరుత్థానాలు మానవ చరిత్రనే కొత్తమలుపు తిప్పాయి. ఈ కొత్త సంవత్సరంలో నూటపదో దావీదు కీర్తనలో యేసును చూడండి. మత్తయి 5-7 తరువాత 24-25 ఆధ్యాయాలలో యేసుక్రీస్తు చెప్పిన దివ్యమైన ప్రబోధాలు మననం చెయ్యండి.

యోహాను 14-16 ఆధ్యాయాలు అమోఘమైన ఆధ్యాత్మిక కళాఖండాలు. వీటిని ధ్యానించండి. స్మరించండి. ఈ రోజున సగటు మానవుడి మానసిక ప్రపంచంలో భయం, తోడేళ్ళు, దయ్యాలు స్వైరవిహారం చేస్తున్నాయి. అంచేత విశ్వాసులారా! ధైర్యమూ, నిరీక్షణ వలన ఉత్సాహము తుదమట్టుకు స్థిరంగా చేపట్టండి. మరోమాట- జ్యోతిష్యం పిచ్చి అన్ని దేశాల్లోనూ ఉధృతమవుతోంది. ప్రేమ వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, ప్రయాణాలు వగైరాలకు తిథి, వార నక్షత్రాదులను సంప్రతించి ప్రయోజనం లేదు. యేసు నెరిగిన వారికి భవిష్యత్తు భయపెట్టే 'బూచి' కాదు. యేసు నడిపిస్తాడు. పదండి ముందుకు! విజయోత్సవంతో అడుగిడండి. కొత్త సంవత్సరం వచ్చింది. కొత్తదనంలో ఆకర్షణ వుంది. మనిషి క్రీస్తునందు నూతన సృష్టి అయినప్పుడు అతడికి దినదినము అంతటా కొత్తదనమే గోచరిస్తుంది. అపొస్తలుడైన పౌలు క్రీస్తునందు కొత్త విలువలు నేర్చుకున్నాడు. క్రీస్తును స్వీకరించిన తనకు నూతన దృక్పథం వచ్చింది.

తన జీవిత నావ మునిగిపోబోతుంటే అందులో ఉన్న చెత్తచెదారం తీసి పారేసి, నావను తేలిక చేసుకోవాలి గదా? క్రీస్తు కావాలంటే మిగతావన్నీ విలువ లేనివని గ్రహించాలి. క్రీస్తును నమ్మి తన ఆత్మ రక్షణకై ఆయన మీదనే పూర్తిగా ఆధారపడాలి. మనిషి స్వప్రయత్నమూ, స్వనీతి, మురికి, చెత్త. దేవుని నీతి క్రీస్తు ద్వారానే సంక్రమిస్తుంది.

## పునరుత్థాన విలువ

పునరుత్థాన శక్తిని ఎరిగినవాడై మిగతావన్నీ క్షుద్రమనీ, విలువలేనివనీ అంచనా వేయగలిగాడు. సిలువను గురించిన అభ్యంతరాలెన్నో ఉన్నాయి. సత్యంకోసం చిత్రహింసకు గురికావలసి ఉంది. యేసు మరణ పునరుత్థానాల విలువ నెరిగినవాడే నూతన వ్యక్తి. క్రీస్తును విశ్వసించిన వారి పునరుత్థానం జీవమే! ఇది మనిషిలో నవ నూతన క్షోభ ప్రకల్పన చేస్తుంది. పునరుత్థానం క్రైస్తవ విశ్వాసికి మహిమ. ఫిలిప్పి 3:13 లో అపోస్తలుడైన పౌలు వ్యక్తం చేసిన తీర్మానం మనందరికీ నూతన సంవత్సర ప్రాంగణ నినాదం! "నేనో పని చేస్తాను. వెనక ఉన్నవి మరచి ముందున్న వాటి కోసమై వేగిరపడతాను. గురి వద్దకే పరిగెత్తుతాను."

## ఎస్కిమో అనుభవాలు

ఎస్కిమోలు ఆర్కిటిక్ ప్రాంతీయులు. వీరికి ఓ విచిత్రమైన అలవాటుంది. ఏరోజుకారోజే జీవిస్తారు. కలహాలు, జగడాలు వస్తే తెల్లారేటప్పటకే అంతా మరిచిపోతారు. వీరు వేటగాండ్లు. తరుచూ దెబ్బలాటలొస్తాయి. కొట్టుకుంటారు గూడా. కేకలేసుకుంటారు. వాగ్వివాదాలు వేడెక్కుతాయి. అయితే రాత్రి వచ్చి, వారి మనసుల్ను శుభ్రంగా తుడిచేస్తుంది. పొద్దున్నే లేచి చిరునవ్వుతో ఒకరినొకరు పలకరించుకుంటారు.

సోదరుల్లాగా కలసి మెలసి పని చేసుకుంటారు. ఎవరన్నా వచ్చి. "నిన్న మీరు దెబ్బలాడుకున్నారు గదా!" అని జ్ఞాపకం చేస్తారనుకోండి. "ఆ.. అది నిన్నగదా" అంటారు! "అది నిన్న, గతం. మరిచిపోయాను. అవి నిన్నటి సంగతులు. ఈ రోజులోకి వాటిని తీసుకరాను " అని చెప్పగలవారు ధన్యులు. జీవితం హాయిగా గడపాలంటే యిదే సరైన మార్గం. వెనకటి మనస్పర్థలు మరచిపోవటము గొప్ప సుగుణం.

## పౌలు తీర్మానం

ఫిలిప్పి పత్రికలో పౌలు ''వెనక ఉన్నవి మరచిపోతాను" అంటున్నాడు. పౌలు విజయ రహస్యం ఈ వచనంలో ఉంది. "వెనక ఉన్నవి విస్మరిస్తాను. ముందున్న వాటిని అందుకునేందుకు వేగిరపడతాను. క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలిగే బహుమానం పొందాలని, గురి వద్దకే పరిగెత్తుతున్నాను."

## నేటి స్థితిగతులు

మన చుట్టూరా సమాజంలో పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఆకలి గొన్న కడుపులు ఆక్రందన చేస్తున్నాయి. రోగం, బాధా ఉధృతంగా చెలరేగుతున్నాయి. లోకంలో చీకటి దట్టంగా అలుముకుని ఉంది. సైతాను గుప్పిట్లో ఉంది ఈ ప్రపంచం. నైతిక, ఆధ్యాత్మిక సమస్యలు కోకొల్లలు. అణుశక్తి తాలూకు భయంతో రాజ్యాలు ఒకదాన్నొకటి నమ్మలేకపోతున్నాయి. వీటిని మనం మరువలేము. దౌర్భాగ్యులెందరో హతాశులై మూలుగుతున్నారు. వారిని జ్ఞాపకము ఉంచుకొని సాయం చెయ్యలి. విలాపవాక్యాలు 3:22 లో చెప్పినట్లు "ఆయన వాత్సల్యత ఎడతెగక నిలుస్తుంది. గనుక మనం నిర్మూలం కాకుండా ఉన్నాము." మనిషి దేవుణ్ణి నమ్మలేక పోవచ్చుగాని, దేవుడు మాత్రం మనిషిని నమ్మి, తన దగ్గర చేర్చుకుంటాడు. మనిషి అక్కర ఎంత తీవ్రమో, దేవుడు మనిషికి అంత సన్నిహితుడు. ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తును గురించిన భయాందోళనలు మనిషిని పట్టి పల్లారుస్తున్నాయి. జీవితం అర్థరహితమని కొందరు నిరాశకు గురి అవుతున్నారు. అయితే మనం దేవుని వైపు చూచి, ఆయనయందు సంపూర్ణ విశ్వాసముంచితే, మనం తేలికగా ముందడుగు వేయగలుగుతాము.

## మరచిపోకూడనివి


దేవుడు గతంలో మనల్నెంతో దీవించాడు. మన ఆత్మలను ప్రోత్సహించగలిగినన్ని దీవెనలు అంతటా మన చుట్టూరా ఉన్నాయి. ఆయన మనకు పరలోక విషయంలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమూ ఇచ్చాడు. క్రీస్తునందు సమస్త వనరులూ మనకు అందుబాటులో ఉన్నాయి. సర్వ పరిపూర్ణతా క్రీస్తునందు మనదే. క్రీస్తు దేవునివాడు. మనం క్రీస్తువారం. మంచిదంతా మనకోసమే దేవుడు సంకల్పించాడు. కృప వెంబడి కృప దేవుడు మనకు అనుగ్రహించాడు. క్రీస్తుతో పాటు సమస్తమూ దేవుడు మనకు ఇచ్చివేశాడు. పైనున్నవన్నీ క్రీస్తునందు మనవే! ప్రతి అవసరాన్నీ క్రీస్తునందు దేవుడు తీరుస్తాడు. ఈ సంగతులు ఎన్నటికీ మరువరానివి!

## మరచిపోవలసినవి

మనవి కానివి, మనకు లేనివి మనం మనసులో పెట్టుకోకూడదు. జరిగింది మరోలా జరిగిఉంటే బావుండేదే అనే ఆలోచనలు పెట్టుకోకూడదు. నిన్నటికి నిన్నటితోనే పోయింది. ఈ రోజును రేపటినీ దేవుడు నాకిచ్చాడు. ఆయనకు స్తోత్రం అని చెప్పుకోవాలి. ఎవరో నిన్ను గాయపరిచారు. ఈ సంగతులు మరిచిపోవాలి. అందరితో సమాధానంగా ఉండాలి. నీ గురించి ఎవరికైనా అభ్యంతరం కలిగితే దాన్ని వెంటనే తొలగించాలి. ఎవరిని గురించి కూడా విరోధ భావనలు మనసులో ఉంచుకోకూడదు. గతకాలపు పాపాల బరువును దించేసుకోవాలి. దేవుని క్షమాపణ పొందాక, దేవుడే వాటిని మరిచిపోయాక, నీవు వాటిని ఉంచుకోవటం, జ్ఞాపకముంచుకోవటం తప్పు. తూర్పుకు పడమరకు ఎంత దూరమో దేవుడు మన అపరాధాలను అంత దూరం చేశాడు. ఉత్తర దక్షిణాల మధ్య దూరం చేశాడు. ఉత్తర దక్షిణాల మధ్యదూరం మనకు తెలుసు – కాని తూర్పు పడమరల దూరమెంతో ఎవరికి తెలుసు? అనంతం! దేవుడు మనల్ను క్షమించి, మన పాపాలను అంతదూరంగా విసిరి పుచ్చుక పారేశాడు.

## కనిపెట్టాలి

యెషయా 40:31 ప్రకారం యెహోవా కోసం ఎదురు చూచేవారు నూతనబలం పొందుతారు. పక్షిరాజువలె రెక్కలుచాపి, పైకెగురుతారు. అలయక పరిగెత్తుతారు. సొమ్మసిల్లక నడిచి పోతారు! ముందుకు ప్రయాణించాలి. వెనకటివి మరచిపోవాలి. కనిపెట్టాలి. ఆశాభావంతో ముందుకు చూడాలి. ముందుచూపు లేనివాడు జీవితయాత్రకు తగడు. మరువవలసినవి మరచిపోయి, ముందడుగు వేసేవారి కెన్నో బహుమానాలు. నిరీక్షణతో, సేవాదృక్పథంతో నడవాలి. నీకు కీడుచేసిన వారిని గురించి తలంచటం మానెయ్యి. నీసాయం కోరేవారికి శక్తివంచన లేకుండా సాయం చెయ్యి. దైవాశీస్సులు.



# నూతన తీర్మానాలు

డా॥డి.దేవసహాయం

**మరో కొత్త** సంవత్సరం రానే వచ్చింది. ఈ సంవత్సరం 2009 అమలులోనికి వచ్చేసింది. మనం నడవాల్సిన మార్గం యెషయా 35:8 లో నిర్దేశించి చూపబడింది. ఇది రాజమార్గం. పరిశుద్ధ మార్గం. అపవిత్రులు పోకూడని మార్గం. మార్గస్తులకు ఏర్పరచబడింది. మూఢులైనా అందులో నడిస్తే, తోవ తప్పరు. మన మార్గం గొర్రెపిల్ల మార్గం. పావురం మార్గం. క్రీస్తును ఎరిగిన ప్రజలు నడిచే మార్గం. ఇది ఇరుకైన మార్గం. వెలుగు, పునరుత్థానం. ప్రభువుతో, తోటి విశ్వాసులతో నడవాల్సిన మార్గం. ఇది ఒంటరి మార్గం కానే కాదు.

ప్రియ పాఠకులారా ఈ సంవత్సరంలో ఈ మొదటి మాసంలోనే మీరు కొన్ని తీర్మానాలు దేవునితో చేసుకోవాలి. గడిచిన సంవత్సరంలో ఏ పనులు లేదా మాటలు లేదా వ్యసనాలు దేవునికి వ్యతిరేకమైనవిగా ఉన్నాయో ఈ నూతన సంవత్సరంలో ఇక మీ జీవితంలో అవి కనబడవని దేవునితో తీర్మానం చేసుకొని వాటిని విడిచిపెట్టండి. అంతేకాదు దేవుడు చేయమన్న అనేకమైన కార్యాలు, ఆజ్ఞలు చేయకుండా గత సంవత్సరంలో అశ్రద్ధ చేసినట్లయితే ఈ నూతన సంవత్సరంలో వాటిని ఒక ప్రణాళిక ప్రకారం చేయడానికి సిద్ధపడి దేవునితో ఒక తీర్మానం చేసుకోండి. గలతీ 6:9 లో చెప్పినట్లు మనం మేలు చేయటంలో విసుకు లేకుండా ఉండాలి. ఆలయక మేలు చేస్తే, తగిన కాలంలో పంటకోస్తాము. మన ప్రయాసం ప్రభువునందు వ్యర్థం కాదు. స్థిరులమై కదలకుండా ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికీ ఆసక్తులమై ఉందాము. నిబ్బరమైన బుద్ధితో మెళకువగా ఉందాము. దేవుడు మనల్ను సంపూర్ణులనుగా చేసి బలపరుస్తాడు.

## నెహెమ్యా మాదిరి:

నెహెమ్యా తన పని ముగిసేవరకూ ఆ స్థలం వదిలి పెట్టలేదు. యెరుషలేము పాడై పోయింది. గుమ్మాలు కాలిపోయి ఉన్నాయి. మంచికార్యం చేయటానికి బలం పుంజుకున్నాడు. సన్బల్లట్టు, టోబియా, గెషెము వచ్చి వేళాకోళం చేశారు. తృణీకరించారు. పరలోక నివాసి అయిన దేవుడే నెహెమ్యా ఉధ్యమాన్ని సఫలం చేశాడు. 52 రోజుల్లో కట్టడం పూర్తి అయింది. శత్రువులకు జారుగుండె పడింది. ఇది దేవుడి పని అని వారికి బోధపడింది.

## ఏది విత్తితే అదే పంట:

ఇదే దేవుని సార్వత్రిక నియమం. పని మొదలు పెట్టి దాన్ని ముగించ లేకపోతే, నగుబాట్లు. కొత్త సంవత్సరంలో నువ్వేది విత్తుతావో సంవత్సరాంతంలో ఆదే పంట నీకు లభిస్తుంది. అందుచేత కొన్ని సూత్రాలు పాటించాలి.

## బైబిలు కంఠతా చెయ్యాలి:

బైబిలు వచనాలను కంఠస్తం చెయ్యాలనే తీర్మానం గొప్పది. ఇది మంచి అభ్యాసం. ప్రార్థన జీవితం బలపడాలంటే, నీ సాక్ష్యం నిగ్గుదేలాలంటే, యితరులకు నీ సలహా సంప్రదింపులు అర్థవంతం కావాలంటే, వాక్యం కంఠతా చెయ్యాలి. తద్వారా నీ వైఖరి మారుతుంది. నీ దృక్పథం మెరుగవుతుంది. నీ మనసు పదును దేరుతుంది. విశ్వాసం, నిశ్చయత దృఢతరమవుతాయి.

## బైబిలు ఎందుకు అవసరం?

కీర్తనలు 37:31 దేవుని వాక్యం నీ హృదయంలో ఉంటే నీ అడుగులు జారవు. కీర్తనలు119:9-11 యువకులు వాక్యాన్ని బట్టే తమ నడతను జాగర్తగా చూచుకోవాలి. శుద్ధి పొందాలి. పూర్ణ హృదయంతో దేవుడిని వెదికి, ఆయన ఆజ్ఞలను

విడిచి తిరగకుండా, ఆయన ఎదుట పాపంచేయకుండా హృదయంలో దేవుని వాక్యం ఉంచుకోవాలి. దేవుని ఆజ్ఞలను గైకొని, మనిషి బ్రతుకుతాడు. సామెతలు 7:3 హృదయ ఫలకం మీద వాక్యాన్ని రాసుకోవాలి. అంతరంగంలో దేవుని మాటలు నిలుపుకొని, అది పోకుండా వాటిని పెదవుల మీద నిలిచి ఉండనివ్వాలి.

## అన్వయించుకోవాలి:

విడివిడిగా అక్కడో వచనం, యిక్కడో వచనం కంఠతా చేసేకంటే పెద్ద పెద్ద వాక్య భాగాలను నేర్చుకోవటం పెద్దవారికి మంచిదనిపిస్తుంది. కంఠతా చేసిన వాక్యభాగం దైనందిన జీవితానికి అన్వయించుకోవాలి. వాక్యం కంఠతా చెయ్యండి. ఇది తప్పనిసరి. సైనికుడి చేతిలో ఆయుధం బైబిలు. దాన్ని సమయోచితంగా ప్రయోగించాలంటే, వాక్యాన్ని కంఠతా చేసి తీరాల్సిందే. ఇంక ఆలస్యమెందుకు? ఇప్పుడే వాక్యాన్ని చదవటం ప్రారంభించండి.

## అలవాట్లు:

ప్రతి ఒక్కరికీ ఏదో అలవాట్లు. కొన్ని అలవాట్లు ఎంత ప్రయత్నం చేసినా వదలవు. కొందరు అన్నం తినేటప్పుడు పెద్ద శబ్దం చేస్తూ చప్పరిస్తారు. మరికొందరు ఊరికే గోళ్ళు కొరుక్కుంటారు. మరి కొందరు ముక్కు ఎగచీదుతూ ఉంటారు. జేబుల్లో చేతులు పెట్టుకోవటం ఇలాంటి అలవాట్లు క్రమేపి స్థిరపడిపోతాయి. దారంలాగా అరంభమై పెద్ద మోకులవుతాయి. వెకిలి చేష్టలని తెలిసినా, అలవాట్లు మానుకోలేక, అగచాట్లు పడుతుంటారు.

## యేసుద్వారానే జయం:

నా మటుకు నేను ఇలా చిల్లర అలవాట్లను మానలేక, విసుగెత్తి చిట్టచివరికి యేసుప్రభువు సాయంతో జయించగలిగాను. 1 కొరింథి 6:1 మరువరాని హితవు. అన్నిటిలో నాకు స్వతంత్ర్యం ఉంది. కాని, అన్నీ చేయదగినవి కావు. నేను దేనికీ లోబడటానికి ఒప్పుకోను. నిష్ప్రయోజకరమైన అలవాట్ల సంగతి ఇది.

## విలక్షణమైన అలవాట్లు:

కొందరు అతిగా తింటారు. అతిశయోక్తులు మాట్లడటం మరి కొందరి అలవాటు. ఉట్టినే అబద్ధాలాడలం, ప్రతిదానికీ 'చూద్దాం - ఇప్పుడు కాదులే' అనటం. ఊరికే అనుమాన పడటం ఇతరులలో తప్పులు పట్టే బుద్ధి, దుబారా, అనాలోచితంగా తప్పుచెయ్యటం, ఇవన్నీ అలవాట్లే. త్రాగుడుమందుల మీద ఆధారపడటం, చుట్ట, బీడి, సిగరెట్లు, ఇంద్రియాలోలత, ఇవన్నీ మరవాల్సిన అలవాట్లు. అందాకా ఎందుకు సినిమా పిచ్చి, టీల పిచ్చి, వీటిని మానకపోతే, అవి నిన్ను లోబరచుకొని చంపుతాయి.

## సమర్థన పనికిరాదు:

నేస్తం, నీ అలవాట్లను సమర్థించుకోవద్దు. ఒక్కొక్క అలవాటు క్రమేపి మానేస్తూ ఉండు. అలవాట్లకు బానిసవై, బాధపడేకంటే, నెమ్మదిగా వాటిని తగ్గించటం, వాటిని లోబరచుకోవటం శ్రేయస్కరం. క్రమశిక్షణం ఎంతో అవసరం. ఈ కొత్త సంవత్సరం నిన్ను నీవు క్రమశిక్షితుడివై యేసు శిష్యుడివిగా చూచుకోవాలి. యేసువైపు చూడు. ఉదయం నుండి సాయంకాలం వరకూ ఆయన నీతో ఉండి, ఈ అలవాట్లను వదిలించుకునేందుకు సాయం చేస్తాడు.

## ఇద్దరు యజమానులు:

మత్తయి 6:24 మననం చేసుకోవాలి. ఎవరూ ఇద్దరు యజమానుల కింద పనిచేయలేడు. యేసే నీ యజమాని. అలవాట్లు నిన్నేలకూడదు. మనస్సాక్షికి కల్మషం తోచకుండా ప్రోక్షించబడిన హృదయంతో, నిర్మలోదకంతో స్నానం చేసిన శరీరాలతో, విశ్వాసంలో సంపూర్ణ నిశ్చయత కలిగి, యధార్థ హృదయంతో మనం దేవుని సన్నిధికి చేరాలి.

## క్రైస్తవుల పని తీరు:

ఎలా ఉండాలి? ఎలా పని చేయాలి? నమ్మకంగా, విధేయులై అప్పగించ బడిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి. క్రైస్తవ భక్తి అంటే ప్రార్థన ముసుగు వేసుకొని పని ఎగగొట్టటం కాదు. క్రైస్తవ జీవితాన్ని లోకం బాగా వడగట్టి, మరీ చూస్తుంది. నిజాయితీ, విశ్వసనీయత, క్రమశిక్షణ, సరైన వేళకు పని చేయటం, పనిలో నాణ్యత, సంతోషం, ఉత్సాహం గలవాడే క్రైస్తవుడు. 1 కొరింథి 10:31; కొలస్సీ 3:17; మత్తయి 5:16. ఈ మూడు వచనాలూ కొత్త సంవత్సరానికి గొప్ప ఆశీర్వచనాలు, భోజనం చేసినా, పానం చేసినా, ఏమి చేసినా, దేవుని మహిమకోసం చేయటం మనం అవశ్య కర్తవ్యం. మాటచేత గాని, క్రియచేతగాని, మీరేమి చేసినా సమస్తమూ ఆయన పేరట చేయండి. యేసు ద్వారా తండ్రి ఆయిన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించండి. మనుషులు మన సత్క్రియలను చూచి, పరలోక తండ్రిని మహిమ పరిచేటట్లు వారి యెదుట మీ వెలుగును ప్రకాశింపనివ్వండి.

ఈ నూతన సంవత్సరంలో పాతదైన ప్రతి చెడ్డపని విడిచి, మంచి పనులు చేయడానికి దేవునితో నీవొక తీర్మానం చేసుకోవాలి. దేవుడు మిమ్ములను సమృద్ధిగా దీవించును గాక!

మారిన జీవితాలు

# మోక్ష ప్రాప్తికై తపించు

గాదె వెంకట సుబ్బారావు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు సమీపంలో గల కవిటం అనే గ్రామానికి చెందిన అంతియెక్ చర్చి సువార్తికులు, లెక్చరర్ అయిన గాదె వీరవెంకట సుబ్బారావు గారి ఆధ్యాత్మిక అనుభవాలు.

"మేము వైశ్యులము. మా తండ్రిగారి అన్నదమ్ములు ముగ్గురు. ఇద్దరు మేనత్తలు, మా తాత, నాయనమ్మలు అన్యులుగానే కొనసాగుతున్నారు. మా ఇలవేల్పు వెంకటేశ్వరస్వామి మేము తిరగని పుణ్యక్షేత్రం లేదు.

ఇలా ఉండగా 1970 సం॥లో పాలకొల్లులో ఉంటున్న మా పెదమేనత్త గారికి మెదడుకు సంబంధించిన టి.బి. వ్యాధి సోకింది. ఆమె వయసు 24 సం॥రాలు. ఆమెకు ఇద్దరు పాపలు. ఈ పరిస్థితిలో ఆమెకు గల ఆస్తి యావత్తును మా కులదైవం హుండీలో వేయాలని మ్రొక్కుకొనుట జరిగింది. కాని స్వస్థత చేకూరలేదు ఎన్నో నోములు, ఉపవాస దీక్షలు చేశాము. విశాఖపట్నం తీసుకువెళ్లి ఆసుపత్రిలో చేర్చాము. ఈ వ్యాధి నయం కావడం సాధ్యపడదని వైద్యులు చెప్పారు. మేము ఎంతో నిరాశతోను, ఆవేదనతోను వున్న సమయంలో బ్రాహ్మణ కులస్థురాలైన టీచరు, వైశ్యకులస్థురాలైన ఒక సోదరి మా వద్దకు వచ్చి యేసుప్రభువు గురించి మొదటగా వివరించారు. వారిద్దరు క్రైస్తవ విశ్వాసులే. ప్రభువుని నమ్ముకుని ప్రార్థన చేస్తుండగా, ఒక సహోదరి పరిశుద్ధాత్మ ప్రేరణతో మా మేనత్తను దేవుడు స్వస్థపరుస్తాడని చెప్పడం జరిగింది. కంటిచూపు తప్ప నోటమాటలేని మేనత్త స్వస్థపడింది. మాట్లాడింది, లేచి నడిచింది. వైద్యులు కూడా ఆశ్చర్యపడే రీతిలో దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. దేవునికి మహిమ కలుగును గాక ! మా మేనత్త గారిని విశాఖ నుంచి కవిటం గ్రామానికి తీసుకువచ్చాము.

మేనత్తను ప్రభువు స్వస్థపరచినందుకు కావలంటే పదివేల రూపాయలు కానుకగా యివ్వండి గాని, క్రీస్తును మాత్రం ఇంటిలోకి తీసుకు రావద్దని మా తాతయ్య, కుటుంబసభ్యులు అన్నారు.

అపొ.కా. 16:31 ప్రకారం ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అపుడు నీవును, నీ యింటివారును రక్షింపబడుదురు. ఈ వాక్యాన్ని నమ్మి మొదటగా మా తండ్రి గాదె సత్యనారయణమూర్తి మారుమనసు పొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొంది, పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. మా తల్లి ముత్యకాంతమణి ఫిట్స్ వ్యాధి నుండి విడుదల పొందగా, దేవునిపై విశ్వాసం ఉంచారు. మార్టేరులో ఉండే మా రెండవ మేనత్త గ్రంధి వెంకటలక్ష్మి గారికి నలుగురు సంతానం. చివరి సంతానమైన రాణి 1972లో జన్మించింది. జన్యులోపం వల్ల ఆ పాప కుడికాలు పైకి లేచిపోయేది. డాక్టర్లు పరీక్షించి ఆ పాప అవిటితనం పోదని చెప్పేశారు. ఆ పాప కొరకు ఒక రోజు రాత్రి ప్రార్థన చేయగా ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. ఈ ఆశ్చర్యకార్యమును బట్టి ఆ పాప తల్లిదండ్రులు ప్రభువును విశ్వసించి బాప్తిస్మం పొందారు. మా తాతగారు గడ్డల వల్ల ఎంతో బాధపడ్డారు. ఒక రోజు రాత్రి దేవుని స్వరం ఆయనను పిలువగా, వెంటనే లేచి, ప్రార్థించుకొనుచున్న మా గదిలోకి వచ్చి 'దేవా! పాపిని క్షమించుము, నా రోగము స్వస్థపరుచుము' అని ప్రార్థించగా వెంటనే ప్రభువు ఇలా బదులు చెప్పాడు 'నేను స్వస్థపరుస్తాను, నీ ఆయుర్దాయం పొడిగిస్తున్నాను' అని ఆశీర్వదించాడు. దేవుని కృపను బట్టి మా తాతగారికి స్వస్థత చేకూరగా, బాప్తిస్మం పొంది సువార్త ప్రకటన కూడా ప్రారంభించారు. ఆ తర్వాత మా నాయనమ్మ వీరరాఘవమ్మ, మా తల్లి, మేనత్తలు, పినతండ్రులు నమ్మి బాప్తిస్మం పొందారు.

ఆచార్య ఆరార్కేమూర్తిగారు, మా ఇంటిని దర్శించి "దీపం వెలిగించి మంచం క్రింద, కంచం క్రింద పెట్టరాదు మనుషులందరికీ వెలుగునివ్వడానికి దీప స్తంభం మీదనే ఉంచాలి" అని హితబోధ చేశారు. చిన్న పరిచర్యను మా మేడ హాలులో ప్రారంభించారు. మా గ్రామంలో గల వివిధ కుటుంబాల వారు, ఇతర గ్రామాల వారు అనేకమంది వచ్చి మా సంఘంలో చేరి బాప్తిస్మం పొందారు.

1977 డిశంబర్‌లో మద్రాసులో అంతర్జాతీయ సువార్తికులు డా॥బిల్లీగ్రాహాం గారి సభలు జరిగాయి. అపుడు మా సంఘం నుంచి పదిమంది మద్రాసు వెళుతుండగా నేను కూడా వెళ్లాను. నేను నగరం చూడాలని వెళ్లాను. సభల కొరకు కాదు ఆ సభల్లో రెండవ దినాన, బిల్లీగ్రాహంగారి సందేశం విన్నాను. 'యవ్వనుడా ! నీ యవ్వనమందు సంతోషపడుము. నీ కోరిక చొప్పున ప్రవర్తింపుము. అయితే, వీటన్నిటినీ బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చును' (ప్రసంగి 11:9) అని ఆయన చెప్పిన వాక్యాలు నన్ను ఆలోచింపచేసినవి. ఆ పిమ్మట నేను మారుమనసు పొంది రక్షణ తీర్మానం చేసుకొని కవిటం తిరిగివచ్చాను. అంతకు ముందు దివి తాలూకాలో వచ్చిన ఉప్పెనలో శవాలు కుప్పలుగా పడి ఉండటం నన్ను ఆలోచింపజేసింది. నిజమేగా మరి – ఏదో ఒకరోజున నేను కూడా చనిపోతాను.

ఈ లోకం విడిచిపెట్టాలి ఇక తర్వాత పునర్జన్మ లేదు. మానవ జన్మ ఉన్నతమైనది. తదుపరి నరకం (పాతాళం) లేదా పరలోకం (స్వర్గం) యవ్వనేచ్ఛలు కలిగిన నేను వేషధారిగా నాకు నరకమే ప్రాప్తి అని తలంచి ఈ పాప శిక్షనుండి విడిపించబడే మార్గాన్ని అన్వేషిస్తున్నాను.

యేసును నోటితో ఒప్పుకుని, దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని విశ్వసించుట ద్వారా రక్షింపబడగలనని తెలుసుకుంటిని. "సర్వ పాపపరిహారో రక్త ప్రోక్షణమవశ్యం. తద్ రక్తం పరమాత్మ పుణ్యదాన బలియాగం' – యేసుప్రభువు సిలువపై పంచ గాయముల ద్వారా రక్తం కార్చి (ప్రజల పాపపరిహారార్ధం) తిరిగి మూడవ రోజున లేచిన మృత్యుంజయుడని విశ్వసించాను. పాపాల విషయమై పశ్చాత్తాపపడి, మారుమనసు పొంది 1978 జనవరిలో బాప్తిస్మం స్వీకరించాను. పాపపు జీవితానికి స్వస్తి చెప్పాను. క్రీస్తు కొరకు జీవిస్తున్నాను.

మా అక్కయ్య కవితకు వివాహ వయసు వచ్చింది హిందు మతాచారం ప్రకారం పెళ్ళి చేయాలన్న ఒత్తిడి వచ్చింది. అయితే మా అక్క ఇదివరకే బాప్తిస్మం పొంది యున్నది. అద్భుతంగా 1980లో ఆచార్య ఆరార్కే మూర్తిగారి ద్వారా క్రైస్తవ సాంప్రదాయంలో ఆమె వివాహం జరిగింది.

అయితే 1981లో సైతాను నామీద దాడి చేశాడు. నేను లోకాశలకు లొంగిపోయాను చివరకు పందులు మేపుకునే పొట్టు నాకు గతి అయింది. ఎం.కాం. పాసయ్యాను సంతోషం లేదు. శాపానికి గురి అయ్యాను అబద్దాలాడాను మా చిన్న బావమరిది పదహారేళ్ల బాలుడు మా అత్తవారింటిలో చనిపోయాడు. మామగారు శ్రీ గ్రంధి సత్యనారాయణ ప్రభువు నందు నిద్రించారు.

1985లో నా పాప స్థితిని బట్టి ప్రభువు దగ్గర విలపించాను. ఒకనాటి ఉదయం వాక్యమైన దేవుడు ఒక సోదరి ద్వారా యెషయా 43:25 ప్రకారంగా "నేను నేనే నా చిత్తానుసారముగా నీ అతిక్రమములను తుడిచి వేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసుకొనను" ఈ మాటల ద్వారా ఓదార్చబడి తిరిగి మారుమనసు పొంది చావైనా, బ్రతుకైనా ప్రభువు కోసమేనని, తీర్మానించుకున్నాను. ఒక జీవన ఉపాధి ఇమ్మని ప్రభువును కోరాను. ఆయన కనికరించి ఉద్యోగానికి మార్గం చూపారు. నేను ఎక్కడ ప్రభువును అవమాన పరచానో అక్కడ అనగా పెనుగొండ కాలేజీలో లెక్చరర్‌గా 1985 నవంబర్‌లో ఉద్యోగం దయచేశాడు. అప్పటి నా జీతం 500 రూ. వాక్యములో చెప్పినట్లు దానిలో దశమభాగం ప్రభువునకు ఇచ్చాను. ప్రస్తుతం నా నెలసరి జీతం 22,000 రూ. నా భార్య మారుమనసు పొంది 1985లో బాప్తిస్మం స్వీకరించినది. మమ్ములను ఆ దేవుడు దీవించి ఇద్దరు కుమారులను దయచేశాడు. పెద్దకుమారుడు సతీష్‌బాబు బి.టెక్., చిన్న కుమారుడు పాల్ సుధీర్ బి.టెక్., మా చెల్లెలు బాలసరోజ (తాళ్లపూడి) మారుమనసు పొంది బాప్తిస్మం పొందినది. పాలకొల్లులో మా వదినగారు నాళం మంగతాయారు (పద్మ) రక్షింపబడింది.

కొన్నాళ్ళ తర్వాత, ధనాపేక్ష శోధన వచ్చింది. దేవుడిచ్చిన ఉద్యోగంతో తృప్తి చెందక, ధనాశతో షేర్ల బిజినెస్ చేశాను. దేవుని మాటకు 'అవును' అని చెప్పాలి. సైతాను మాటకు 'వద్దు' అని చెప్పాలి. సహచర సంఘస్థులకు 'అలాగే' అని చెప్పాలి. సైతాను పెట్టిన ధనాశకు వద్దని చెప్పక పోవడం వలన ఒకే ఒక్క రోజులో 90వేల రూ. నష్టపోయి నిందకు హేతువుగాను సామెతకు ఆస్పదముగాను వుండి, వ్యవసాయ భూమిని అమ్మి నష్టాన్ని చెల్లించాను.

మేము మందిరం కొరకు ప్రార్ధించగా ఏ విధమైన సంస్థాపరమైన సహాయం లేకుండానే విశ్వాసము ద్వారా పది లక్షల రూపాయల మందిర నిర్మాణానికి దేవుడు సహాయం చేసాడు.

ఈ లోక నటన గతిస్తుంది. యేసయ్య తిరిగి రానున్నాడు. మారుమనసు పొందని వారు, పొందాలని పొందిన వారు ప్రభువు కోసం జీవించాలని, సైతాను భ్రమలను జయించాలని ఆశీర్వాదము, మోక్షప్రాప్తి పొందాలని సవినయంగా మనవిచేస్తున్నాను.

**God so loved the world, that He gave His only begotten son, that whosoever believeth in Him should not perish, but have everlasting life.** (John 3:16)

*a man of God has exhibited the "greatness" of this text as follows.*

| | | |
|---|---|---|
| GOD | - | The greatest being |
| SO | - | The greatest degree |
| LOVED | - | The greatest affection |
| THE WORLD | - | The greatest object |
| THAT HE GAVE | - | The greatest act |
| HIS ONLY | - | The greatest treasure |
| BEGOTTEN | - | The greatest relationship |
| SON | - | The greatest gift |
| BELIEVETH | - | The greatest trust |
| SHOULD NOT PERISH | - | The greatest deliverance |
| BUT HAVE | - | The greatest assurance |
| EVERLASTING | - | The greatest purpose |
| LIFE | - | The greatest blessing |

collected By- **Bro. K. Paramanandam.**


# FAITH BAPTIST BIBLE COLLEGE

**Peechinamughal Road, P.O. Iringole - 683 548, Ernakulam Dist., Kerala.**

*Phone:* 0484 - 2203834, 2525994 *e-mail:* faithbaptist@sify.com

Visit our website: www.fbbcindia.org

Invites applications from believers for the following theological training:

| COURSE | DURATION | QUALIFICATION |
|---|---|---|
| Diploma in Theology (Dip.Th.) | 2 Yrs | SSLC Pass |
| Bachelor of Theology (B.Th.) | 3 yr for +2 or 12th/4 yr for SSLC | +2 or 12th or SSLC |
| Bachelor of Religious Education (B.R.E.) | 3 yr for +2 or 12th/4 yr for SSLC | +2 or 12th or SSLC |
| Bachelor of Ministry (B.Min.) | 3 yr for +2 or 12th/4 yr for SSLC | +2 or 12 or SSLC |
| Master of Divinity (M.Div.) | 2-3 years | B.Th.with B Grade, B.A. or equivalent |
| Master of Religious Education (M.R.E.) | 2 years | B.R.E., B.A. or equivalent |
| Master of Ministry (M.Min.) | 2 years | B.Th., B.R.E., B.A. or equivalent |
| Master of Theology (M.Th.) | 1-2 years with M.Div., 3-4 years with B.Th. or B.A. | |

**N**ew students must arrive by June 1st, 2009.

- ∗ **S**ix-story building: hostel for men, women
- ∗ **L**arge library with 110 Journals, etc.
- ∗ **Q**ualified teaching staff
- ∗ **E**xcellent spiritual atmosphere
- ∗ **C**omputers, Bible softwares, Internet facilities available for students

**S**cholarships available to the deserving students

**Y**ou may download the application forms from the website or send Rs. 30/- by M.O. to:

***Registrar, Faith Baptist Bible College, Peechinamughal Road, PO. Iringole - 683 548, Ernakulam Dist., Kerala***

# రూపాంతరము

**డా॥యేలూరి ఆశీర్వాదం**

పాఠకులందరికి నూతనవత్సర శుభాకాంక్షలు. మనలను సజీవులనుగా ఉంచిన దేవదేవునికి స్తుతిస్తోత్ర సహస్రములు. “మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును , సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి, నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.” **-అపో॥పౌలు**

**రూపాంతరము:** రూపాంతరము అనగా మరొకరూపము. (Transfiguratioin) మన ప్రభువైన యేసు కొండమీద రూపాంతరము పొందెనని మనకు తెలుసు. అయితే ఈ వ్యాసము యేసు రూపాంతరమును గూర్చినది కాదు. మన మనస్సు మారి, నూతనమగుట వలన రూపాంతరము పొందుడని అపొస్తలుడైన పౌలు వ్రాసియున్నాడు.

గొంగళి పురుగు సీతాకోకచిలుకగా మారడం. అది గొంగళిపురుగుగా ఉండగా ఆకుల్ని తిని వేస్తుంది. దానిని అందరూ అసహ్యించుకుంటారు. అది నష్టం కలిగిస్తుంది. మార్పు చెందిన పిదప ఆశ్చర్యపడతారు, యిష్టపడ్తారు. సీతాకొకచిలుక చూచుటకు చాల అందంగా ఉంటుంది. రంగుల రెక్కలు, దాని ఆహారపు అలవాట్లు, ఆకారం మారుతుంది. అది పువ్వులలోని మకరందాన్ని (తేనె) గ్రోలును. అది ఎగురును. ఆ పాత గొంగళిపురుగేనా ఈ సీతాకోకచిలుక? అని అంతా ఆశ్చర్యపోతారు, ఆనందిస్తారు. మనమును మనస్సు మారి నూతనముకావాలి, రూపాంతరము పొందాలి. అంతా ఆశ్చర్యపడాలి.

**నూతన సృష్టి**

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల, వాడు నూతన సృష్టి (new creation) పాతవి గతించెను. ఇదిగో క్రొత్తవాయెను.

**నూతన బుద్ధి**

మీరు జరిగించిన అక్రమక్రియలన్నిటిని విడిచి నూతన హృదయమును, నూతన బుద్ధియు తెచ్చుకొనుడు. మీరు మనస్సు త్రిప్పుకొనుడి.

**నూతన బలము**

యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందెదరు. వారు

పక్షిరాజులవలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు. అలయక పరుగెత్తుదురు. సొమ్మసిల్లక నడిచి పోవుదురు.

**నూతన కార్యములు**

యెహోవా సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యములు నూతన పరచుము. సంవత్సరములు జరుగుచుండగా వాటిని తెలియజేయుము. అని హబక్కూకు వలె మనము ప్రార్థింతుము.

**నూతన వాత్సల్యత**

దేవుని వాత్సల్యత యెడతెగక నిలుచునదా. గనుక మనము నిర్మూలము కాకున్నవారము. అనుదినము నూతనముగా ఆయనకు వాత్సల్యత పుట్టుచున్నది. **–యిర్మీయా**
నవీన స్వభావము: కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని, మీ చిత్తవృత్తియందు నూతన పరచబడిన వారై నీతియు, యధార్థమైన భక్తియు గలవారై దేవుని పోలికగా సృష్టింపబడి నవీన స్వభావమును ధరించుకొనవలెను.

**క్రొత్త ముద్ద**

మీరు క్రొత్తముద్ద (new lump) అవుటకై ఆ పాతదైన పులిపిండిని (పాపమును) తీసి పారవేయుడి. పులిసిన పిండి కొంచెమైనను, ముద్దంతయు పులియజేయును. దుర్మార్గత, దుష్టత్వమునను పులిపిండితో కాక, నిష్కపటము, సత్యము అను పులియని రొట్టెతో పండుగ ఆచరింతుము.

**నూతన హృదయము**

నూతన హృదయము మీకిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను. రాతిగుండె తీసివేసి, మాంసపు గుండెనిచ్చెదనని దేవుడు సెలవిస్తూ ఉన్నాడు.
ఈ నూతన సంవత్సరంలోనైనా నూతన స్వభావము కలిగి, ప్రభురాకకు సిద్ధపడుదము.

## • సెప్టెంబర్ గ.ను.క జవాబులు•

**అడ్డం ▪**

1. ఇమ్మానుయేలు 3. ప్రయాస 5. స్వనీతి 6. యేసు 7. చువ్వ 8. ముదిరిన 10. చిన్నది 11. కోయ 12. ఓగు 14. జన 16. ఒగర్చు (తలక్రిందులు) 19. జెకర్యా 20. సీను 21.లాబాను 23. గొల్యాతు 25. నురుగు

**నిలువు ▪**

1. ఇశ్రాయేలు 2. యేడ్చుచున్నది 3. ప్రతివాది 4. సత్యమున 8. జయము (తలక్రిందులు) 9. రిక్తు 10. చిగుర్చును 13. ష్టి 15. నజరేతు 17. ఒహోలా 18. దాగోను 20. సీయోను 22. బావి 24. గొల్ల

# క్లుప్త ప్రసంగాలు



## యెహోవా దేవుని పేర్లు

- Jehovah - Jireh (యెహోవా యీరే) దేవుడు సమకూర్చును (చూచుకొనును) (The Lord will Provide) (ఆది 22:14).
- Jehovah - Tsidkenu-The Lord our Righteousness యెహోవా సిద్కెను – ప్రభువే మన నీతి (యిర్మి 23:6).
- Jehovah - Ropheka - The Lord our Healer యెహోవా – రుఫెకా – నిన్ను స్వస్థపరచు యెహోవా (నిర్గ 15:26).
- Jehovah - Nissi - The Lord our Benner యెహోవా నిస్సి – ప్రభువే మన ధ్వజము (నిర్గమ 17:15).
- Jehovah - Shammah - The Lord is There ఉన్నవాడైన దేవుడు (యెహో 48:35) (నిర్గమ 3:14).
- Jehovah - Shalom - The Lord our Peace యెహోవా – షాలోము – ప్రభువే మన సమాధానము (న్యాయ 6:24).

Jehovah - Rohi - The Lord our Shepherd
యెహోవా – రోహి – యెహోవా నా కాపరి (కీర్తన 23:1)

***(ప్రత్యేక గమనిక – ఈ పేర్లన్నీ 23వ కీర్తనలో ఉన్నాయి. ధ్యానించండి)***

## దైవభక్తిగల స్త్రీలు (కొ.ని)

- దొర్కా – (అపొ॥కార్య 9:36).
- అన్నా – (లూకా 2:36–38).
- (a) యేసు తల్లియైన మరియ (లూకా 2) (b) లాజరు సోదరి మరియ । (లూకా 10: 41–42);(c) మగ్దలేనె మరియ (యోహాను 20:1–18)
- లూదియ – (అపొ॥కార్య 16:14–15).
- ప్రిస్కిల్ల – (అపొ॥కార్య 18:26).
- పెర్సిస్ – (రోమ 16:12).
- లోయి, యూనికె – (2 తిమోతి 1:5).


## సెప్టెంబరు గ. ను. క ఆల్ కరెక్టు రాసిన వారి పేర్లు

బి.కెంపురత్నకుమారి – హన్మకొండ, ఎన్. శాంతికుమారి – లక్కవరం, రాజశ్రీ చంద్రమణి – కుప్పం, కె.నవనీతమ్మ – గుంటూరు,యు.యస్.పురుషోత్తము – ప్రొద్దుటూరు, పి. ప్రకాశరావు –మంగళగిరి, బి.కృపానందము – నర్సాపురం, యం.సి.మనోహరమ్మ – రామచంద్రనగర్, యస్.మెర్సిలారెన్స్ – కాకినాడ, యం.సువర్ణరత్నం – కంచికచర్ల, బి.షైజా,షుని – చీరాల, జి. పద్మరాజు – కాకినాడ, శ్రీమతి దీనటికిష్టోఫర్ – హన్మకొండ, శ్రీమతి.కె.విమల – హైదరాబాదు, డి.డి.డి.ఎ.మణి – విశాఖపట్నం, ఆర్. జయమ్మ – గుంతకల్లు, ఎ.యస్.ప్రభావతి – గుంతకల్, సి.హెచ్.రమేషన్ – అవిడి, శ్రీమతి. ఎస్.పుష్పరాగం – గుంటూరు, పి.ఆశీర్వాదమ్మ – విజయనగరం, ఫెయిత్ రాజమణి – మైలవరం, ఉన్నం సుబాషిణి – తెనాలి, ఎస్తేరు కృపకరన్ – కదిరి, ఎమ్.సంపతి – చేగుంట్ల, జి.పాల్ – కలసపాడు, జె.పుష్పమ్మమైఖల్ – కడప, సి.రాణిప్రమీల – కర్నూలు, ఆర్.యం.విజయకుమారి – మదనపల్లె, బి.శాంతకుమారి – కడప, బి.ఎన్.హేమలత – మదనపల్లి, కె.వంశీ – చీరాల, ఎన్.సత్యనారాయణ – విశాఖపట్నం, ఎస్.రామకృష్ణ – ఇబ్రహీంపట్నం, ఎ.మునిరాజు – కడప, యస్,కమలమ్మ – ఒంగోలు, పి.యస్.భాగ్యవతమ్మ – గిద్దలూరు, యమ్.స్వర్ణలత – కర్నూలు, పి.దేవదానం – నంద్యాల, యన్.మార్తమ్మ – బెంగుళూరు, రెవ.జె.జెర్మియా – కమ్మం, జెర్మియా పులిపాక – పెదపులిపాక, పి.మేరీకృప(భానుశ్రీ) – విజయవాడ, టి.సువర్ణరాజరత్నం – కడప, జి.స్వర్ణలత సుందరం – కడప, మార్తా యేసుదాస్ – జమ్మలమడుగు, టి.శాంతరత్నం – ఏలూరు, యస్.జమీమ – సుళ్ళూరుపేట, పి.విమలమణి – సూర్యారావుపేట, యమ్.గ్రేస్‌సలోమి – పులివెందుల, జి.రిబ్కమ్మ – కలశపాడు, యస్.యఫ్.కస్తూరిబాయి – మదనపల్లె, టి.శోభారాణి – హన్మకొండ, కె.దేవకరుణ – అనంతపురం, వి.రోదే – అమీనపురం, కె.వి.రత్నం – హన్మకొండ, యస్.జాసన్‌మాథ్యూస్ – ఒంగోలు, బి.మణిజయప్రకాశ్ – అమ్మిరెడ్డిగూడెం, యన్.శాంతిశ్రీ – పామర్రు, వి.నరసమ్మ – విస్సన్నపేట, సలోమిమార్టిన్స్ – బీమవరం, వర్ధన్‌ప్రియ – దివియర్రాదెడ్డిపాలెం, జె.ప్రసాదరావు – రంపయర్రపాలెం, కె.పుష్పలీల – తెనాలి, బి.ఆనీమేరి – హైదరాబాదు, కె.విజయ – తెనాలి, హెచ్.సరళమ్మ – గిద్దలూరు, బి.వనజకుమారి – వరంగల్, వై.మాణిక్యం,వైఎస్తేరమ్మ,కె.శశీల్య – కంచికచర్ల, భారతిమేరిప్రియం – కడప, కె.సమూయేలు – తాడేపల్లిగూడెం, జి.జోసఫ్‌కిశోర్ – చింతగుంట్ల, జె. కమలదేవి – విజయవాడ, ఆర్.రాజ్యలక్ష్మి – మంతెన.

# MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)

Affiliated to Senate of Serampore College (SSC)





Offers Theological Education under the ministry of Vision Natives. MCT trains nationals, as Godly leaders to serve their nation. Medium of instruction is English. Courses begins on June 20,2009. Dedicated men and women above 18 years. Who has passed 10+2 are qualified to apply.

## COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Pre - Theology | MCT Certificate | 1 year | 10th passed |
| Certificate of Theology (C.TH) | MCT Diploma | 2 years | 10th passed |
| Integrated Bachelor of Divinity (I.B.D.) | SSC Degree | 5 $^1/_2$ years | 12 passed Equivalent |

For Applocation & Prospectus send Rs. 75/- M.O. or Demanad Draft in faviour of :


**Master's College of Theology**

**Plot No. 5 -7 Kommadi Road, Madhurawada,**
**Visakhapatnam - 530 041**
**Andhra Pradeshg, South India,**
**Phone : 0891-2739803 & 5256342**
**e-mail: mctvizag@sify.com**

**Last date to receive the filled in Applications 15th May, 2009**

# ప్రార్ధన వేదిక

1. డి. మార్తమ్మ- కాకినాడ
కుమారునికి సంతానం కోసం
2.శ్రీమతి అనంతరావు-హైదరాబాద్
మోకాలి నొప్పుల స్వస్థత కోసం
3. టి. జాకబ్‌రెడ్డి- సాంబల్‌పూర్
కుమారుని కోసం
4.లిడియామోజెస్- అనంతపురం
భర్త ఉద్యోగం రెగ్యులర్ అగునట్లు
5. పి. సుధారాణి- విశాఖపట్నం
మేరిగారి కుటుంబసమస్యల కోసం
6. వై. మరియమ్మ- చెన్నై
ఆరోగ్యం కోసం
7. జి. జయమ్మ- అనంతపురం
మనవడి ఆరోగ్యం(కిడ్నీ సమస్య) కోసం
8. ఆర్. ఆల్బర్ట్- వరంగల్
కాలు స్వస్థత కోసం
9. సిహెచ్. రాజేశ్వరి- తెనాలి
కోడలి ఆరోగ్యం (క్యాన్సర్) కోసం
10. జి. అనుపమ- నెల్లూరు
కుటుంబము కోసం
11. యం. విజయ- ఏలూరు
మా ఆదరణ కోసం
12. యన్. మేరిభాయి- విశాఖపట్నం
కంటి స్వస్థత కోసం
13. వీరయ్య- అమరావతి
భార్య ఆరోగ్యం (పక్షవాతం)కోసం
14. పి. ప్రకాశరావు- మంగళగిరి
రెండవ కుమారునికి సంతానం కోసం
15. యి. దీనమ్మ-ఖమ్మం
సేవ చేయుచున్న కుమారుని కోసం
16. దయానా బెంజమిన్-విశాఖపట్నం
కుమార్తె కుటుంబ ఆదరణ కోసం
17. జి. జయసుందర్‌రాజు- తాడిపత్రి
బిడ్డల వివాహాల కోసం
18. జె. అబ్రహాము- పొన్నెకల్లు
ఋణసమస్యల నుండి విడుదల కోసం
19. జి.బి. రావు- విజయవాడ
గృహనిర్మాణం కోసం
20. కె.యస్. లలితభాయి- కలశపాడు
కుటుంబ రక్షణ కోసం
21.యన్. శాంతిశ్రీ- పామర్రు
భర్త ట్రాన్స్‌ఫర్ కోసం
22. యోసేబు- చాట్లమడ పోస్టు
సంతానం కోసం
23. మునిపల్లి రాజారావు-చీమకుర్తి
సన్ని స్వస్థత కోసం
24. బి. లీలావతి- అనంతపూర్
భర్త మారుమనస్సు కోసం
25. దయామణిజార్జి- రేణిగుంట
కోడలి ఉద్యోగం కోసం
26. అనుసూయమ్మ- బాపట్ల
ఆరోగ్యం కోసం
27. పుష్పరాగం- గుంటూరు
క్రిష్టాఫర్ కుటుంబము కట్టబడునట్లు
28. కె. లిల్లీమార్గరేట్- నాగెళ్ళపురం
ఉద్యోగం నందు ప్రమోషన్ కోసం
29. జి.ఆర్. హేమలత- ఎర్రగడ్డ
కుటుంబము కోసం
30. జి. కోటయ్య- వినుకొండ
చిన్న కుమారుని మారుమనస్సు కోసం




# బైబిల్‌లోని పేర్లు వాటి అర్థాలు

**అదాదా** = నిత్యాలంకారమైనది; లేక పండుగ.
యూదా గోత్రపు దక్షిణప్రాంతంలో ఒక పట్టణము - యెహో 15:20-32

**అదామా** = నేల లేదా కోట.
నఫ్తాలి గోత్ర స్వాస్థ్యమందలి ఒక పట్టణము-యెహో19:35-38

**అదామి** =నరుడు లేదా బలపరచబడిన స్థలము.
నఫ్తాలి గోత్రస్వాస్థ్యమందలి ఒక పట్టణము-యెహో 19:33

**అదాయా** = యెహోవా అలంకరించెను; లేక యెహోవాచేత నలంకరింపబడినవాడు.
(1) యూదా రాజైన యోషీయా తల్లి యొక్క తండ్రి - 2 రాజు 22:1
(2) గెర్షోను వంశస్థుడైన ఒక లేవీయుడు - 1 దిన 6:41, 42
(3) బెన్యామీను వంశస్థులలో ఒకడు-1 దిన 8:21
(4) అహరోను వంశస్థులలో ఒక లేవీయుడు-1 దిన 9:12; నెహె 11:12
(5) యూదా రాజైన యోవాషు అధిపతులలో నొకని తండ్రి - 2 దిన 23:1
(6) ఎజ్రాకాలమందు బానీ వంశస్థులలో నొకడు-ఎజ్రా 10:29
(7) బానీ వంశస్థులలో మరియొకడు - ఎజ్రా 10:38
(8) యూదా వంశస్థులలో నొకడు - నెహె 11:5

**అదారు** = మహిమ గలది; లేక తేజోమయ మైనది.
మార్చి ఏప్రిల్ మాసములలోపడు యూదుల పన్నెండవ నెల - ఎజ్రా 6:15; ఎస్తే 3:7, 13; 8:11; 9:1, 15, 16, 19, 21

**అద్దారు** = ఘనత; లేక అధిక మహిమ. ఎదోము దేశపు సరిహద్దునకు సమీప మందు యూదా గోత్రస్వాస్థ్యములోని ఒక పట్టణము - యెహో 15:3

**అద్దారు** = విశాలమైనది; లేక ఘనమైనది. బెన్యామీను మనుమడు - 1 దిన 8:3

**అద్నా** = సుఖానుభవము లేదా సంతోషము.
(1) రాజైన దావీదు సైన్యమందు అధిపతియైన ఒక మనష్షే గోత్రికుడు-1 దిన 12:20
(2) రాజైన యెహోషాపాతు సైన్యాధిపతులలో ఒక ప్రధానుడు-2దిన 17:14
(3) ఎజ్రాకాలమున అన్యస్త్రీని పెండ్లిచేసికొనిన ఒక ఇశ్రాయేలీయుడు-ఎజ్రా 10:30
(4) యెహోయాకీము ఏలుబడిలోని ఒక యాజకుడు - నెహె 12:15

**అద్మా** = ఎఱ్ఱనిది. సొదొమయను పట్టణముతో కూడ నశించిన ఒక గ్రామము - అది 10:19; 14:2,8; ద్వితీ 29:23; హోషే 11:8

**అద్మాతా** = పారసీకుల, మాదీయుల యొక్క ఏడుగురు ప్రధానులలో ఒకడు-ఎస్తే 1:15

**అద్ది** = ప్రభువైన యేసు వంశావళియందున్న వారిలో ఒకడు - లూకా 3:28

**అద్రియ** = కఱ్ఱలేనిది. ఇటలీ దేశమున తూర్పు దిక్కునందలి సముద్రము - అ.కా. 27:27

**అదీతాయిము** = విస్తారమైన దోపుడు గల గ్రామము; లేక రెట్టింపలంకారము. యూదయ లోయలోని ఒక పట్టణము - యెహో 15:36

**అదీనా** = మృదువైనది; లేక భూషణము. రాజైన దావీదు సైన్యాధిపతులలోని ఒక రూబేను గోత్రికుడు - 1దిన 11:42

**అదీయేలు** = దేవుని అలంకారము; లేక దేవుని భూషణము

(1) షిమ్యోను వంశస్థులలో నొకడు - 1 దిన 4:36

(2) యెరూషలేము నివాసియై యుండిన అహరోను వంశస్థులలో నొకడు - 1 దిన 9:12

(3) రాజైన దావీదు బొక్కసము మీద నియమింపబడినవారిలో ఒకని తండ్రి -1 దిన 27:25

**అద్రీయేలు** = దేవుని మంద; లేక దేవుని ఘనత. రాజైన సౌలుకు అల్లుడైయుండిన ఇశ్శాఖారు వంశస్థులలో ఒకడు. - 1సమూ 18:19; 2సమూ 21:8

**అదుమ్మీము** = ఎఱ్ఱమన్ను: లేక ఎఱ్ఱని స్థలములు. యూదా గోత్రస్థానమునకును బెన్యామీను గోత్రస్వాస్థ్యమునకును మధ్యనున్న కొండప్రదేశము - యెహో 15:7; 18:17

**అదుల్లామీయుడు** = అదుల్లాము కాపురస్థుడు - ఆది 38:1,12,20

**అదుల్లాము** = దొడ్డి: లేదా విశ్రాంతి స్థలము.

(1) యెరూషలేమునకు సమీపమందుండిన ఒక రాజకీయపట్టణము - యెహో 12:9,24;15:33,35; 2దిన 11:7; నెహె 11:30; మీకా 1:15

(2) యెరూషలేము దగ్గరనున్న ఒకపెద్ద గుహ-1సమూ 22:1;2సమూ 23:13; 1దిన11:15

**అదొనీకాము, అదోనీకాము** = నా ప్రభువు లేచియున్నాడు; లేదా దేవుడు లేచియున్నాడు, జెరుబ్బాబెలుతో కూడ యెరూషలేమునకు తిరిగివచ్చిన కొందరి గోత్రపితరుడైన ఒక ఇశ్రాయేలీయుడు - ఎజ్రా 2:13; 8:13; నెహె 7:18

**అదోనీబెజెకు** = బెజెకుయెక్క ప్రభువు, లేదా మెరుపుగల ప్రభువు. బెజెకను పట్టణమందు ఏలిన కనానీయుల రాజు. న్యాయా 1:5,6,7

**అదోనియా** = యెహోవా నా ప్రభువు. (1) రాజైన దావీదు నాలుగవ కుమారుడు - 2సమూ 3:4; 1దిన 3:2; 1రాజు 1:5; 2:28 (23 సార్లు) (2) యూదా రాజైన యెహోషాపాతు కాలమందలి ఒక లేవీయుడు - 2దిన 17:8 (3) నెహెమ్యా కాలమందలి జనుల ప్రధానులలో ఒకడు - నెహె 10:16

# నూతన సంవత్సరం



బ్రదర్.కె.పరమానందం

మహాకృప కనికములు గల దేవుడు మనలను మరియొక క్రొత్త సం॥లో 2009 ప్రవేశపెట్టిన ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు స్తుతి స్తోత్రములు చెల్లించుచున్నాము.

నూతన సంవత్సరము:- గత పండ్రెండు మాసములు జీవితయాత్రలో అనేక విషయములతో సాగివచ్చియున్నాము. కొందరు బాధ, కన్నీరు, విచారములతోను - మరికొందరు పొరపాట్లు, అపజయములు - లోపములతోను సాగివచ్చియున్నారు. వీటన్నింటిలోను రక్షకుడు విమోచకుడైన ప్రభువు మనలను కాపాడి భద్రపరచి 2009వ సంవత్సరములో ప్రవేశింపజేసియున్నాడు. ఇది ప్రభువు దయ.

నూతన సంవత్సరము (2009) యే విధముగా యుండునో మనమెరుగము- క్రైస్తవునికి ఈ క్రొత్త సంవత్సరము, ఈ నూతన యాత్రలో జీవితములను క్రీస్తుప్రభువు ఆదరించి నిరీక్షణతో, ధైర్యపరచి వెనుకటి వాటిని మరచి, ముందున్న వాటి కోరకు వేగిరపడుటకు (ఫిలిప్పీ 3:13) కృప యిచ్చును గాక. దైవజనులు పౌలు చెప్పినట్లు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని గురియొద్దకే పరుగెత్తుచున్నాను. ఈ నిరీక్షణతో మనపరుగును కొనసాగించుదుము గాక (ఫిలిప్పీ 3:14).

మన పాపములు, శ్రమలు, బుద్ధిహీనత, పరితాపములు మనలను కృంగుదలతో హృదయబాధ అనుభవించిన దినములలోను, దేవుడు కృపాహస్తము మనలను మందలించి నడిపించిన దినములను జ్ఞాపకం చేసికొని క్షమాపణ హృదయముతో క్రీస్తు రక్తము ద్వారా హృదయ శుద్ధి కలిగిన వారమై (1యోహాను 1:7,9) క్రొత్త హృదయముతో - క్రొత్త సంవత్సరములో ప్రవేశించుటకు ప్రభువు కృప చూపును గాక.

దయ, కనికరములు గల ప్రభువు సెలవిచ్చిన మాట- అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను. క్రొత్త ఆకాశము, క్రొత్త భూమిని కలుగజేసిన ప్రభువు నూతన హృదయము గలిగి నూతన వ్యక్తిగా ప్రభువు రాజ్యములో ప్రవేశము కలదు. (ప్రకటన 21:5) రాబోవు దినాలలో శోధనలు, శ్రమలు రావచ్చును - భవిష్యత్తులో దేవుని వాగ్దానముల యందు నమ్మకముంచి మనలను బలపరచి, నడిపించు దేవుని పై ఆధారపడి క్రొత్త సంవత్సరములో సాగివెళ్లుదుము గాక-

దైవజనుడైన యెహోషువతో దేవుడు సెలవిచ్చిన మాట - మీరు వెళ్లుత్రోవ మీరింతకు ముందుగా వెళ్లినది కాదు. (యెహోషువ 3:4) ఈ వాగ్దానము నేడు మనమును స్వీకరించి ధైర్యముతో ఆయన త్రోవలో యాత్ర కొనసాగించుటకు ప్రభువు కృప చూపును గాక - మరియు దేవుడు యెహోషువను ఈ విధముగా ధైర్యపరచి నూతన మార్గములో ఇశ్రాయేలీయులను నడిపించెను - నేను మోషేకు తోడై యుండినట్లు నీకును తోడై యుందును, నిన్ను విడువను నిన్ను ఎడబాయను, నిబ్బరము కలిగి ధైర్యముగా నుండుము. (యెహోషువ 1:5,6) ఈ నిరీక్షణ నమ్మిక కలిగిన వారమై నిజక్రైస్తవునిగా మనము క్రొత్త సంవత్సరములో సాగి వెళ్లుదము గాక. నూతన సంవత్సరములో భయ ఆందోళనలను ఎదిరింపులను విడిచి కృపాసువార్తను ప్రకటించుటకు ఆత్మీయ బలముతో నూతనకృప, నూతన ఆశీర్వాదము, నూతన వెలుగు, నూతన ధైర్యము, నూతన నిరీక్షణలతో నూతన బలము, నూతన సంతోషముగలవారమై ప్రభువుతో సాగిపోవుదుముగాక.

దుఃఖహృదయుడైన యిర్మీయా ఆనాడు యెరూషలేమును

గూర్చియు, ఇశ్రాయేలీయులను గూర్చియు విలపించి వ్రాసిన వాక్కులు ఈ నాడు లోబడని క్రైస్తవులకు ప్రభువైన యేసు దుఃఖాక్రాంతుడుగా దయ, ప్రేమ పలుకులు (మత్తయి 23:37, లూకా 19:41) చెవిని పెట్టి జీవితము సరిదిద్దుకొని నూతన సంవత్సరము ప్రారంభించుము.

యిర్మియా పలుకులు:- యెహోవా కృపగలవాడు- ఆయన వాత్సల్యత యెడతెగక నిలుచునది గనుక మనము నిర్మూలము కాకున్నవారము, అనుదినము నూతనముగా ఆయన వాత్సల్యత పుట్టుచున్నది. నీవు ఎంతైన నమ్మదగినవాడవు- యెహోవా నా భాగమని నేననుకొనుచున్నాను. ఆయన యందు నేను నమ్మికయుంచుకొనుచున్నాను. తన్ను ఆశ్రయించు వారి యెడల యెహోవా దయాళుడు. నరులు ఆశకలిగి యెహోవా అనుగ్రహించు రక్షణ కొరకు ఓపికతో కనిపెట్టుట మంచిది. (విలాప 3:22-26) విధేయత గల హృదయముతో ప్రభువుని స్వీకరించిన దేవుని దీవెనలు పొందగలవు. దేవుడు నిన్ను ఈ నూతన సంవత్సరము నూతన దీవెనలతో నింపును గాక.

## పాఠకులకు మనవి

- మీరు స్వీకరించే ఆశీర్వాదాలు ఇతరులూ స్వీకరించేలా పత్రికను వారికి పరిచయం చేయండి.
- పత్రికకు మీరు చందా చెల్లించారా? ఒక వేళ మీరు చందా చెల్లించకపోతే వెంటనే మీ చందా రెన్యూ చేసుకోండి. మీ సౌకర్యం కోసం అప్పుడప్పుడూ మీకు మనియార్డరు ఫారం పంపిస్తూ ఉంటాము. ఈ సేవలో వినియోగించుటానికి కానుక గాని లేదా మీ సంవత్సర చందా పంపవచ్చు.
- మీరు మీ పత్రిక చందా పంపేటప్పుడు పత్రిక ఖర్చుల కోసం గాని సేవలోని అవసరతలకోసం ఎంతోకొంత ఎక్కువ పంపటానికి ప్రయత్నించండి.
- అన్నిటికంటే మిన్నగా ఈ సేవలో మీ వంతు కర్తవ్యమేమిటో ప్రార్ధనలో ప్రభువును అడగండి, ప్రభువు మిమ్మును ప్రేరేపించిన ప్రకారం సేవలో సహకరించండి. ఈ సేవలోని ఆశీర్వాదాలు మీరూ అనుభవించండి - **ఎడిటర్**

# మహిమ ప్రవేశం

## సహోదరి అన్నమ్మ గారు

సోదరి అన్నమ్మ గారు 2008 డిసెంబరు 12 తేది ఈ లోక యాత్ర ముగించి ప్రభువు సన్నిధికి వెళ్ళారు. అన్నమ్మ గారు సహో॥ కె. పరమానందం గారి శ్రీమతి. బ్రదర్ పరమానందంగారు స్పందన పాఠకులకు సుపరిచితులే!

బ్రదర్ పరమానందం, అన్నమ్మ గార్ల వివాహం ఫిబ్రవరి 14, 1963 సం॥లో దైవజనులు భక్తసింగ్ ద్వారా జరిగింది. సోదరి అన్నమ్మ దైవభక్తి గలిగిన దేవుని ప్రియబిడ్డ. ఉపాధ్యాయనిగా పని చేసి విరమణ చేశారు. ప్రభువుకు సాక్షిగా జీవించారు. దేవుడు వీరిని దీవించి ఇచ్చిన నలుగురు కుమార్తెలు దైవకృప, ఫీబె, సలోమి, గ్లోరి. చిన్న కుమార్తెలిరువురికి వివాహాలు కావలసి ఉంది. పెద్దకుమార్తె దైవకృప, వారి భర్త డా॥ దేవసహాయం గారు స్పందన సంపాదకులుగా సేవలో ఉన్నారు. రెండో కుమార్తె ఫీబె,వారి భర్త ఐజయ లెక్చరర్ గా పని చేస్తున్నారు.

ఈ దుఃఖసమయంలో ఈ కుటుంబ ఆదరణ కోసం పాఠకులు ప్రార్ధించాలని మనవి. ప్రత్యేకించి పరమానందం గారి సేవా పరిచర్య కోసం, వివాహాలు కావల్సిన కుమార్తెలు సలోమి (M.A.Lit.) గ్లోరి (B.Sc, B.Sc Nursing, BE.d) కోసం పాఠకులు భారంతో ప్రార్ధించాలని మనవి.

- ఆచార్య ఆరార్కే

# పైకి చూస్తే



శ్రీమతి
సుజాత సమర్పణ్

**అనగనగా ఓ రాజు.** ఆయనకొక కుమారుడు వున్నాడు. ఆ రాకుమారుడు ఒక రోజు కోటపై కూర్చుని అలా ప్రజలను, వారి చర్యలను గమనిస్తూ వున్నాడు. ఈ లోగా ఆ కోటకు దగ్గర్లో ఒక పేదవాడు వెళ్తున్నాడు. అతన్ని చూచి జాలిపడి ఏమైనా సాయం చేద్దామనుకొని, అయినా దగ్గర్లోనే రాజ భవనం వుందని ఈ పేదవానికి తెలుసు గదా? రాజుగార్ని అడిగితే తప్పక సహాయం దొరుకుతుందని ఇతనికి తెలిసి కూడా ఈ భవనం వైపు చూడడేమిటి? అనుకొని ఆ రాజకుమారుడు ఆ పేదవానిని చప్పట్లు కొట్టి పిలిచాడు.

అయినా ఆ పేదవాడు క్రిందనే వెతుక్కుంటూ వున్నాడు. అప్పుడు యువరాజు ఎలాగయినా ఆ పేదవానితో మాట్లాడాలి అనుకొని తన చేతిని వున్న ముత్యాల కంకణాన్ని క్రిందికి విసిరాడు. ఆ పేదవాడు అది తీసికొని చాలా ఆనందపడి ఇంకా క్రిందికి చుట్టూ వెదకసాగాడు. పై నుండి ఈ కంకణం క్రింద పడిందన్న సంగతి కూడా ఇతడు గమనించలేదా? అనుకొని, తన చేతి వేరొక కంకణాన్ని క్రిందికి విసిరాడు యువరాజు.

పేదవాడు ఎంతో సంబరపడి ఆ కంకణాన్ని కూడా లోపల దాచేసుకున్నాడు గాని పైకి మాత్రం చూడలేదు. అప్పుడు యువరాజుకి కోపం వచ్చి అక్కడే వున్న ఒక రాయిని వాడి నెత్తిమీద పడేలా వేయగానే "అమ్మా" అంటూ పైనున్న భవనాన్ని, యువరాజును చూచాడు.

బాలలూ! సర్వశక్తిమంతుడైన దేవుడు మనల్ని సృజించడమే కాకుండా మనకేం కావాలో అన్ని యివ్వడానికి సిద్ధంగా వున్నాడు. దినమెల్లా మనకోసం చేతులు చాపుతున్నాడు. పరసంబంధమైన, యిహలోక ఆశీర్వాదాలను, ఐశ్వర్యం యివ్వాలని ఎదురుచూస్తున్నాడు. ఎంతో ఉన్నతమైన స్థితిగలవాడు మన యేసయ్య! ఆయన గుణ లక్షణాలన్నీ మనం తెలుసుకోవాలని, మనం గుర్తెరిగి ఆయన వైపు చూడాలని ఆయన కోరుతున్నాడు. ఆయన రాజ్యాన్ని, నీతిని మొదట వెదికితే అన్నీ మనకిస్తాడు. ఆ వాక్యమే దేవుడు. వాక్యం అనుదినం చదువుతుంటే ఆయన మనతో మాట్లాడుతాడు. అలా కాకుండా వుంటే బండ తలపై వేసిన తరువాత పైకి చూచినట్లవుతుంది. అలా కాక మునుపే మనల్ని సృజించిన దేవుని వైపు చూచి, దేవుడు ఎవరు? ఆయనకు మనకున్న సంబంధం గురించి, పరలోక ఐశ్వర్యం గురించి తెలిసికొని ఆయన్ను మన స్వంత రక్షకునిగా అంగీకరిద్దాం. స్తుతిద్దాం! ఆయన్ను సంతోషింపచేద్దాం. సమృద్ధి దీవెనలు యేసయ్య నుండే పొందుదాం!

**మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకండి**

# వివాహవేదిక

## వరుని కోసం...

1. 24 సంII వయస్సు కలిగి M.Sc. B.Ed., చదివి 5'1" ఎత్తు మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న వధువుకు. 30సంIIలోపు వయస్సు,5'4" ఎత్తు కలిగి సమానచదువు కలిగిన లేదా స్కూల్ అసిస్టెంట్‌గా చేస్తున్న వరుడు కావలను రెఫ౹ నెం–**SVV-M-204**
2. 26 సంII వయస్సు 5'3" ఎత్తు కలిగి బి.టెక్ చదివి ఒంగోలు నివసిస్తున్న మాల వధువునకు 28 సంII వయసు కలిగి 5'8" ఎత్తువుండి, బి.టెక్ లేదా యం.టెక్ చేసిన అదే కులానికి చెందిన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంI **9885107051, 08592- 280834** రెఫరెన్స్ నెంబర్ – **SVV-M-205**
3. కారుణ్య యూనివర్సిటి, కొయంబత్తూరులో లెక్చరర్‌గా పనిచేస్తూ నెలకు 20 వేలు జీతం, 24 సంIIలు వయస్సు 5'5" అడుగుల ఎత్తు కలిగి విశాఖపట్నంలో నివసిస్తున్న వధువునకు 30 సంIIలోపు వయసు,5'6" ఎత్తు కలిగి **ME/ M Tech/ MBA/ MCA** వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-206 0891-2511133, 9908978915**
4. ఫిలడెల్ఫియా, యు,ఎస్.ఎలో బిజినెస్ మేనేజర్ పనిచేస్తూ నెలకు 120**K** జీతం, 28 సంII వయస్సు, 5'3" ఎత్తు కలిగి విశాఖపట్నంలో ఉన్న వధువునకు 29-35 మధ్య వయస్సు, 5'6" ఎత్తు కలిగి **M.S** చదివి రక్షణానుభవం, సేవాభావం కలిగి యు.ఎస్.ఎ. లో పనిచేస్తున్న వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-207**
5. 25 సంIIల వయస్సు, 5'2"ఎత్తు , యం.ఎ. హిందీ చదివి ప్రస్తుతం యానిమేషన్ (మాయ) చేస్తున్న సంగారెడ్డి లో నివసిస్తున్న వధువునకు, 26-30 సంIIలలోపు వయస్సు, 5'3"-5'5"ఎత్తు కలిగి ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-208**
6. డి.టి.పి. ఆపరేటర్ మరియు కలర్ డిజైనర్‌గా జాబ్ చేస్తున్న ఐ.పి.సి. సంఘానికి చెంది విజయవాడలో నివసిస్తున్న 28 సంIIరాల వధువుకు చదుకొని ఉద్యోగం చేయుచున్న 35 సంIIరాలలోపు వయస్సు కలిగి,5'6 ఎత్తు గల, విశ్వాసియైన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబరు – **9396974647 (SVV-M-209)**
7. 35 సంIIరాల వయస్సు కలిగి విజయవాడలోని రమేష్ కార్డియాక్ రిసెర్చ్ సెంటర్‌లో పనిచేస్తున్న వధువుకు 40 సంIIలలోపు వయస్సు కలిగి 5'2 ఎత్తు కలిగి టీచర్ లేదా డాక్టర్‌గా చేస్తున్న వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-210**
9. కడపలో నివసిస్తున్న ఆర్.సి.యం సంఘానికి చెందిన 33 సంIIరాల వధువుకు సేవ చేయుచున్న లేదా సేవా మరియు ఉద్యోగము చేయుచున్న 35 సంIIలలోపు వయస్సు కలిగి 5'6 ఎత్తు కలిగిన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ – **9440246263** రెఫ౹ నెంI **(SVV-M-212)**
10. 29 సంIIల వయస్సు, 5 అడుగుల ఎత్తు కలిగి, సెకండరి గ్రేడు టీచర్‌గా ఉద్యోగం చేస్తూన్న ఎరుకల కులానికి చెందిన విశ్వాసియైన వధువుకు విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ – **9866841988 (SVV-M-215)**
11. 23 సంIIరాల వయస్సు, 5'3 ఎత్తు కలిగి, బి.టెక్ చదివిన, చౌదరి కులానికి చెందిన విశ్వాసియైన వధువుకు అదే కులానికి చెందిన బి.టెక్ చేసిన విశ్వాసియైన వధువుకు అదే కులానికి చెందిన బి.టెక్ చేసిన విశ్వాసియైన వరుడు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ – **9490187631** రెఫ౹ నెంI **(SVV-M-216)**
12. 24 సంIIరాల వయస్సు, 5'3 ఎత్తు కలిగి యు.ఎస్.ఎ.లో యం.ఎస్.కెమికల్ చదివిన విశ్వాసియైన వధువునకు దేవుని భయం కలిగి, బాప్తిస్మం తీసుకున్న, విశ్వాసియైన వరుడు కావలెను. వరుడు 25-30 సంIIలలోపు వయస్సు కలిగి, బి.టెక్ లేదా యం.ఎస్. చేసి ప్రస్తుతం యు.ఎస్. ఎ. లో ఉద్యోగం చేస్తుండవలెను. –**9866007011** రెఫ౹ నెంI **(SVV-M-217)**

**విశ్వాసుల కుటుంబాలలోని యువతీయువకులకు స్పందన వివాహవేదిక ఎంతగానో సహకరిస్తుంది. విశ్వాసులయిన తల్లిదండ్రులు, వధువు, వరుడు వివాహవేదికలో సభ్యులుగా చేరండి. మీకు అప్లికేషన్ పంపిస్తాము. దానిలో వివరాలన్నీ మాకు పంపటం వలన సరైన సంబంధం మీకు తెలియజేయటమే గాక ఈ యువతీయువకులందరికోసం ప్రత్యేక ప్రార్ధనలు చేస్తాము. వివరాలకు ఈ రోజే సంప్రదించండి.**

**స్పందన వివాహవేదిక, పోస్టు బాక్స్ 415, విజయవాడ - 520 002.**

# తప్పిపోయిన ఇద్దరు కుమారులు



**లూకా** సువార్త 15వ అధ్యాయములో యేసుప్రభువు చెప్పిన మూడు ఉపమానాలు ఉన్నాయి. మూడవ ఉపమానాన్ని ధ్యానించుకుందాం. లూకా 16:11-32 వచనాలలో ఇద్దరు కుమారుల ఉదంతం ఉంది. దీనిని తప్పిపోయిన కుమారుని ఉపమానం అని పిలుస్తారు. వాస్తవానికి "తప్పిపోయి దొరికిన కుమారుడు'' అనాలి. చిన్నకుమారుని తప్పిపోయిన కుమారునిగా భావిస్తాము గాని, పెద్ద కుమారుడు కూడా తప్పిపోయిన కుమారుడే అని ఈ వాక్యభాగాన్ని జాగ్రత్తగా ధ్యానిస్తే అర్థం చేసుకోగలము. అందుకే ఈ సందేశానికి ఇద్దరు తప్పిపోయిన కుమారులు అని పేరు పెట్టాను. యాకోబు 3:2 చూస్తే 'అనేక విషయములలో మన మందరము తప్పిపోవుచున్నాము (తొట్రిల్లుచున్నాము)' అని ఉంది. గొఱ్ఱెలవలె మనం త్రోవ తప్పిపోయాము. పాపులందరూ తప్పిపోయిన కుమారులే. యేసు చెప్పిన ఇద్దరు తప్పిపోయిన కుమారుల గురించి ధ్యానించుకొందాం. చిన్న కుమారుడు తప్పిపోయిన కుమారుడే అని అందరికి తెలుసు. కనుక చిన్న కుమారుని గురించి కాక, పెద్ద కుమారుని గురించి ఎక్కువగా వివరిస్తాను.

**1. చిన్నకుమారుడు** : లూకా 15:11-24 వరకు చిన్నకుమారుని గురించి వ్రాయబడింది. సాధారణంగా కుటుంబాలలో చిన్న కుమారులను గారభంగా పెంచుతారు. ఈ ఉపమానంలో చిన్న కుమారుడు ఎలా పెంచబడ్డాడో చెప్పబడలేదు. కాని చిన్న కుమారుడు ఆస్తిలో వాటా అడగటంతో ఈ కథ ఆరంభం అవుతుంది. తను తండ్రికి వేరై స్వతంత్రుడిగా జీవించాలనుకొన్నాడు. తండ్రి తన సమయంలో కాకున్నా కుమారుని కాదనలేక అస్తిలో వాటా చిన్న కుమారునికి పంచిపెట్టాడు. వాడు దూరదేశము వెళ్ళిపోయాడు. తన కొరకు ఆస్తిని సమకూర్చిన తండ్రిని దూరం చేసుకున్నాడు. దూర దేశంలో దుర్వ్యాపారంలో ధనమును దుర్వినియోగం చేసుకొని దరిద్రుడిగా మారాడు. దేవునికి దూరం అయితే మనం దరిద్రులము అవుతాము. దేవునికి దగ్గరగా ఉండటంలో ఆశీర్వాదాలు కలుగుతాయి. తనున్న దేశంలో కరువు కలిగింది. చివరికి పందులు తినే పొట్టుతో తన కడుపు నింపుకోవాలని ప్రయత్నం చేశాడు. తనకు దూరం అయినా దేవుడు తన కృపను దూరం చేయలేదు. తండ్రి ఇంటిని జ్ఞాపకం చేశాడు. ఆ చిన్న కుమారునికి తన తండ్రి ఇంటిలోని సమృద్ధిని, అనేక మంది కూలివాళ్లను గుర్తు చేసుకొని పశ్చాతాపపడి తండ్రి వద్దకు తిరిగి వచ్చాడు తృణీకరించక తండ్రి తన తనయుని అక్కున చేర్చుకొన్నాడు. ప్రశస్త వస్త్రాలు, ఉంగరము, కాళ్లకు చెప్పులు తొడిగించాడు. చక్కని విందు, సంగీతము, నాట్యములు సిద్ధపరిచాడు. తన కుమారుడు చనిపోయి బ్రతికెనని తండ్రి ఎంతో సంతోషించాడు.

**2. పెద్ద కుమారుడు** : లూకా 15:25 లో పెద్ద కుమారుడు పొలములో ఉండెను అని ఉంది. ఆ తండ్రి ఎంతో ధనవంతుడు. అనేక మంది కూలి వారికి అన్నము సమృద్ధిగా దొరుకుతుంది. అయినా పెద్ద కుమారుడు పొలములోనికి వెళ్లాడు. అత్మీయంగా ఆలోచిస్తే మత్త 13:38 చూస్తే పొలము లోకము. అంటే పెద్ద కుమారుడు లోకములో ఉన్నాడు. ఈ రోజుల్లో అనేక మంది విశ్వాసులు ఇలా ఉన్నారు. బాప్తీస్మము పొందినా, పరిశుద్ధాత్మను పొందామని చెప్పుకుంటున్నా వారింకా లోకములో(లోకపు ఆశల్లో) ఉన్నారు. చిన్న కుమారుడు దూర దేశానికి వెళ్లి తప్పిపోయాడు. పెద్ద కుమారుడు కూడా తప్పిపోయినా తప్పిపోనట్లు ప్రజల చేత అన్పించుకొన్నాడు.

పెద్ద కుమారుని గురించి ఎనిమిది విషయాలు క్లుప్తంగా ధ్యానించుకుందాం. ఈ విషయాలు చదివిన తర్వాత మీరు ఖచ్చితంగా చెప్పగలరు పెద్ద కుమారుడే తప్పిపోయిన కుమారుడు అని.

**1. ఆస్తిని ఆశించినవాడు** : లూకా 15:12లో చిన్న వాడు తండ్రిని ఆస్తిలో వాటా (తనకు వచ్చు భాగము) ఇమ్మని అడిగాడు. అప్పుడు తండ్రి వారికి (వారిద్దరికి) తన ఆస్తిని పంచిపెట్టాడు. అడిగింది ఒకరు. పంచి పెట్టింది ఇద్దరికి. ఆస్తిని పంచడంలో పెద్ద కుమారుడు వ్యతిరేకించినట్లు చూడలేము. అడగకపోయినా ఆశించినట్లు దీన్ని బట్టి గ్రహించగలము. అడిగితే అవమానానికి గురవుతానని కాబోలు అడిగే ధైర్యం చేయలేదు. పెద్దకుమారుడు, చిన్న కుమారుడు అలా అడగటానికి పెద్ద కుమారుని ప్రోత్సాహముందేమో. ఈ ఇద్దరు కుమారులకు తండ్రి అవసరం లేదు కానీ తండ్రి ఆస్తి కావాలి. ఈ రోజుల్లో అనేకులకు దేవుడు అవసరం లేదు కానీ దేవుని ఆశీర్వాదలు కావాలి. లోకరీతిగా కూడా ఆస్తిని తీసుకుని తండ్రిని గెంటేసిన ఘనాపాటీలయిన కుమారులు ఎందరో ఉన్నారు.

**2. ఆస్వాదించలేని వాడు** : లూకా 15:26లో పొలము నుండి వచ్చిన పెద్ద కుమారుడు దాసులలో ఒకని పిలిచి ఇవి ఏమిటని అడిగాడు. అవి వాద్యములు (సంగీతము), నాట్యము అని గుర్తించలేకపోయాడు. తండ్రి ఇంటిలోని సంగీతాన్ని ఆస్వాదించలేకపోయాడు. అతనికి లోక సంగీతము కావాలి. చెవి గల ప్రతి ఒక్కరు సంగీతాన్ని ఆస్వాదించగలము. ఇతడు ఆత్మీయంగా చెవిటివాడై పోయాడు. ఆత్మ సంఘములతో చెప్పు సంగతులు చెవిగలవారు మాత్రమే వినగలరు. తను పెద్దకుమారుడు కనుక తన అనుమతి ప్రమేయం లేకుండా తన ఇంట్లో అవి జరుగవు. దీనిని బట్టి అతడు తండ్రితో సరైన సంబంధము లేని వాడుగా కన్పిస్తున్నాడు. ఈ రోజులలో అనేక మంది యువకులు ఆధ్యాత్మిక సంగీతాన్నికాక సినిమా పాటలను ప్రేమిస్తున్నారు. ఆత్మసంబంధమైన పాటలు వీరికి గిట్టవు. వీరి చెవులు మందమెక్కాయి.

**3. ఆనందించని వాడు** : లూకా 15:27 చూస్తే తను పిలిచి ఇవి ఏమిటి అని అడిగిన దాసుడు పెద్ద కుమారునితో నీ తమ్ముడు సురక్షితముగా వచ్చియున్నాడు, అని చెప్పాడు. తమ్ముడి రాకనుబట్టి ఆనందించాల్సిన అన్న దుఃఖపడ్డాడు, కోప పడ్డాడు. తనతో పాటు పెరిగి, ఆడుకొని, తనకంటే చిన్నవాడైన తమ్ముడు తిరిగి వచ్చినప్పుడు అతడు నిజంగా ఎంతో సంతోషించాలి. ఈ రోజుల్లో అనేకులు తిరిగివచ్చే తమ్ముళ్లను తృణీకరించే అన్నలుగా ఉంటున్నారు. అనేక మంది విశ్వాసులకు తండ్రితో సరైన సంబంధాలు లేవు. తోటి, సహోదరులతో కూడా సరైన సంబంధాలు లేవు. ఎంత విచారం. సంతోషించాల్సిన విషయాల్లో మనం దుఃఖిస్తున్నామా? సంతోషించే వారితో కూడా సంతోషించుడి, అని అపోస్తులుడైన పౌలు అంటాడు. సంతోషించే తండ్రితో పెద్ద కుమారుడు సంతోషించలేకున్నాడు.

**4. ఆకలిలేని వాడు** : లూకా 15:27లో '... నీ తండ్రి క్రొవ్విన దూడను వధించెను' అని ఒక దాసుడు పెద్ద కుమారునితో అన్నాడు. పొలము నండి తిరిగి వచ్చిన వ్యక్తి అలసిపోయి ఉంటే, ఆకలి వేస్తుంటుంది. క్రొవ్విన దూడను వధించెను అనగానే లేని ఆకలి పుట్టుకురావాల్సిన ఈ వ్యక్తికి ఆకలి చచ్చిపోయినట్లుంది. పొలములో తన కడుపు నింపుకొని వచ్చినట్లున్నాడు. లోక విషయాలతో మన ఆకలిని తీర్చుకుంటూ ఆధ్యాత్మిక విషయాలతో నింపుకోకుండా మన ఆత్మకు అన్యాయం చేస్తున్నామా ? నీతి కొరకు ఆకలిదప్పులు కలిగియుండాలి మనం. వాక్యమనే ఆత్మసంబంధమైన ఆహారం, వాక్యంతో ఎంత నింపుకొంటామో అంతగా బలపడతాము. భౌతిక ఆహారము క్షయమైనది. ఆత్మీయ ఆహారం అక్షయమైనది. దేవుని వాక్యము బోధిస్తున్నప్పుడు కొందరికి నిద్ర వస్తుంది. కొందరు ఆసక్తి చూపరు. వీలయినంత క్లుప్తంగా చెప్పమని దేవుని సేవకులను కోరుతారు. మనలో ఆత్మీయ ఆకలి నిత్యము ఉండాలి.

**5. ఆహ్వానాన్ని తృణీకరించిన వాడు** : లూకా 15: 25-31 వరకు చూస్తే తండ్రి విందు నుండి వెలుపలికి వచ్చి లోనికి రమ్మని కుమారుని కోరాడు,బ్రతిమాలాడు. అతను రానని మొరాయించాడు కాబట్టి బ్రతిమాల్సిన అవసరత ఏర్పడింది. తండ్రి ఆహ్వానాన్ని తృణీకరించే తనయులు అనేకులు ఉన్నారు. ***హెబ్రీ 12:25లో '...భూమి మీద నుండి బుద్ధి చెప్పిన వానిని నిరాకరించినప్పుడు తప్పించుకొనకపోయిన యెడల పరలోకము నుండి బుద్ధి చెప్పు వానిని విసర్జించు మనము తప్పించుకొనక పోవుట మరి నిశ్చయము కదా,*** అని ఉంది. తండ్రి ఆహ్వానములో ప్రేమ ఉంది. పరలోకపు తండ్రి మనకు బుద్ధి చెప్పుతాడు తన ప్రేమను బట్టి పొలము నుండి నిన్ను తండ్రి తన ఇంటికి తన విందుకి పిలుస్తున్నాడు. పెద్ద కుమారునిలా ఆహ్వానాన్ని తృణీకరించ వద్దు.

**6. స్వనీతిని వ్యక్తం చేసిన వాడు** : లూకా 15:29 లో తన తండ్రి తమ్మునికి చేసిన దానితో పోల్చి మాట్లాడాడు పెద్దకుమారుడు. నా స్నేహితులతో సంతోషపడునట్లు నీకు నాకెన్నడును ఒక మేక పిల్లనైన ఇయ్యలేదు అన్నాడు. తండ్రితో సంతోషం లేనివానికి స్నేహితులతో సంతోషం కావలసివచ్చింది.

అస్తిలో వాటా అడగగానే చిన్న కుమారునికి ఇచ్చిన తండ్రి మేకపిల్లను ఎందుకివ్వడు? పెద్ద కుమారుడు అడిగినట్లు లేదు. తండ్రి తన సంతోషం ఎరుగలేదు అన్నట్లుగా పెద్ద కుమారుడు మాట్లాడాడు. చిన్న కుమారునికి జరిగిన స్వీకారము, స్వాగతాన్ని బట్టి అసూయ చెందాడు పెద్ద కుమారుడు. **'అసూయ వలన బుద్ధిలేనివారు చచ్చెదరు'** అని యోబు 5:2లో ఉంది. అసూయ ఆత్మీయ మరణాన్ని కలిగిస్తుంది. తండ్రి ఆస్తి తండ్రి ఇష్టం. ఆయన దానితో ఇష్టమొచ్చిన సమయంలో , యిష్టమొచ్చిన కుమారునికి ఆయన చేస్తాడు.

**8. ఆరోపించిన వాడు** : లూకా 15:30 లో 'నీ ఆస్తిని వేశ్యలతో తిని వేసిన ఈ నీ కుమారుడు రాగానే.....' అతడు తన ఆస్తి దుర్వాపారము వలన పాడు చేసెను అని లూకా 15:13లో ఉంది. ఆ దుర్వ్యాపారము అక్కడ ఏమిటో చెప్పబడలేదు. కాని ఎఫె. 5:18 లో **'మద్యంతో మత్తులై వుండకుడి దానిలో దుర్వ్యాపారము కలదు'** అని ఉంది. కాని వేశ్యాసాంగత్యము వలన ఆస్తిని పాడు చేసుకొన్నాడు అని పెద్ద కుమారుడు అన్నాడు. ఈ విషయం పెద్ద కుమారునికి ఎలా తెలిసింది ? చిన్న కుమారుడు వెళ్ళింది దూరదేశమునకు కదా! దూరదేశములోని సంగతి పెద్దకుమారునికి ఎలా తెలిసింది ? అతను ఆస్తిని ఎలా పాడు చేశాడు అని కాదు ఆలోచించాల్సింది, ఆస్తిని పాడు చేసిన తరువాత ఎలా తన తండ్రి ఇంటికి వచ్చాడు అని సంగతి ఖచ్చితంగా తెలియకుండా ఒకరిపై నిందలు వేయకూడదు. ఆరోపించే స్వభావం అపవాది నుండి వచ్చేది. అభినందించే స్వభావం, అంగీకరించే స్వభావం దేవుని వలన కలిగేవి.

ప్రియ పాఠకులారా ! పై మాటలు చదివిన తర్వాత ఇద్దరూ తప్పిపోయిన కుమారులే అని ఒప్పుకొంటారనుకుంటాను. మీరు పొలము(లోకము) లో ఉన్నారా ? ప్రేమగల తండ్రి ఇంట్లో ఉన్నారా ? నువ్వు పెద్ద కుమారుడువైనా, చిన్న కుమారుడిలాంటి వాడివైనా నిన్ను క్షమించడానికి, నిన్ను స్వీకరించడానికి పరలోకపు తండ్రి సిద్ధంగా ఉన్నాడు. తండ్రి ఇంటిని, విందును, ఆహ్వానాన్ని కాదనకు! ఎంత మంది తప్పిపోయిన కుమారులున్నారు అనేది ప్రాముఖ్యం కాదు. ఎంత మందినైనా ఆహ్వానించుటకు ప్రభువు సిద్ధంగా ఉన్నాడు. ఇంట్లో ఉండే తప్పిపోయారా ? రా లోపలికి విందు ఆరగించు. నువ్వెక్కడ తప్పిపోయినా, నువ్వు తప్పిపోయిన గొర్రెవైనా, నాణానివైనా నిన్ను వెదకి, నీ కొరకు దీపాన్ని వెలిగించి, నీ కొరకు ఊడ్చి, నిన్ను తన మందలో, తన ఇంట్లో చేర్చుకోవాలనేది తండ్రి ఆశ. తండ్రికి బ్రతిమాలించుకొనే అవసరము రానివ్వకు, ఆయన మాటను కాదనకు, ఆత్మీయంగా ఆనందిస్తూ, అసూయ చెందక, స్వనీతిని వ్యక్తం చేయక, ఇతరులను ఆరోపించక ముందుకు సాగిపో. తొట్రిల్లకుండా (తప్పిపోకుండా) ప్రభువు నిన్ను కాపాడగలడు.


## భజరే మానస ప్రభు చరణం (ఆధ్యాత్మిక భక్తి గీతాలు)

**రచన - ఆచార్య ఆరార్కే, డా॥ దేవ దండల, సంగీతం - క్రిస్టఫర్, సమర్పణ - పా॥యేసుపాదాలు, వ్యాఖ్యాత - డా॥ దేవదండల**

**నూతన ఆడియో ఆల్బమ్ " భజరే మానస ప్రభు చరణం" అనే పాటలు శ్రోతలకు అందుబాటులో ఉన్నాయి. ఈ ఆడియో ఆల్బమ్‌లోని పాటలు, ముఖ్యంగా 'భజరే మానస' అనే పాట క్రైస్తవ సంగీత సాహిత్యంలో కొత్త ప్రయోగం.**

పాటల వివరాలు

| | | |
|---|---|---|
| 1. భజరే మానస ప్రభు చరణం | - రచన, ఆచార్య ఆరార్కే | - గానం. కుమారి ప్రణవి |
| 2. వీణ మీటి వేణువు ఊది | - రచన, ఆచార్య ఆరార్కే | - గానం. పాస్టర్ యేసుపాదాలు |
| 3. దేవుని సృష్టి అందమైనది | - రచన, ఆచార్య ఆరార్కే | - గానం. శ్రీమతి హెబ్సీబా |
| 4. బేతని కుటుంబము | - రచన, డా॥ దేవ దండల | - గానం.పా॥యేసుపాదాలు, ప్రణవి |
| 5. నా ఆత్మతో పాడెదను | - రచన, డా॥ దేవ దండల | - గానం. బ్ర. బ్రెయినార్డ్, శారద |
| 6. నా కోసం సమస్తము చేసిన | - రచన, డా॥ దేవ దండల | - గానం. పా॥ యేసుపాదాలు |
| 7. నా జీవిత గమనంలో | - రచన, ఆచార్య ఆరార్కే | - గానం. పా॥ యేసుపాదాలు |
| 8. ప్రేమించే వాడవు నీవు | - రచన, ఆచార్య ఆరార్కే | - గానం. పా॥ యేసుపాదాలు |

**కాపీలు కావల్సివారు - పాస్టర్ కె యేసుపాదాలు, బేతనీపేట, భీమవరం, ప॥గో జిల్లా లేదా స్పందన, ఇయస్ఐ హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ - 520004 అనే అడ్రసుకు రు.50 పంపి తెప్పించుకోగలరు.**

రేడియో పాఠం

# నిర్గమ కాండము



ఆచార్య ఆరార్కే

(గత సంచిక తరువాత 12:21 నుండి)

ఆయన పాపరహితుడైన దేవుని గొర్రెపిల్ల. ఆయనలో ఎట్టి పాపములేదు. హెబ్రీ 7:26, 27. పవిత్రుడును నిర్దోషియు నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును ఆకాశ మండలము కంటే మిక్కిలి హెచ్చు అయినవాడు అయిన ఇట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు. ఈయన సంపూర్ణ సిద్ధిపొందిన కుమారుడు. ఈయన తనను తాను అర్పించుకొని ఒక్కసారే ఈ పని చేసి ముగించాడు.

సోదరీ సోదరులారా ! మన మీద నిలచి ఉన్నపాప శిక్షను తొలగించటానికి పరిశుద్ధుడైన యేసు మాత్రమే సమర్ధుడు. 1యోహాను 3:5 చూడండి. పాపములను తీసివేయటానికి ఆయన ప్రత్యక్షమైనాడు, ఆయన యందు పాపమేమిలేదు. పాపులను విమోచించే శక్తి, హక్కు ఆయనకే ఉన్నాయి. తన ప్రాణం పెట్టి మనల్ను దేవుని కోసం బతికించినవాడు యేసుక్రీస్తు. ఆయన చెల్లించిన వెల ఎంతో గొప్పది. మనము ఏమీ చెల్లించనక్కర్లేదు. యేసు సిలువ మరణంలో అంతా చెల్లించబడింది. దేవునితో మనం కొత్త సంబంధాన్ని క్రొత్త సహవాసాన్ని అనుభవించగలం. తీతు 2:14 ఏమంటున్నదో చూడండి. యేసు సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్‌క్రియల యందు ఆసక్తి గల ప్రజలను తన కోసరం పవిత్రపరచుకొని, తనసొత్తుగా చేసికోడానికి తనకు తానే మన కోసం అర్పించుకున్నాడు. ఎంత గొప్ప విమోచన! హెబ్రీ 9:13-15. మేకల, ఎడ్ల రక్తము, మైలపడిన వారి మీద ఆవు దూడ బూడిదె చల్లడము, శరీర శుద్ధి కలిగేటట్లు వారిని పరిశుద్ధ పరిస్తే, నిత్యుడైన ఆత్మ ద్వారా తనను తాను దేవునికి నిర్దోషిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుణ్ని సేవించటానికి మీ మనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధి చేస్తుంది. యేసుక్రీస్తు యొక్క విమోచన రక్తం ఎంత అమూల్యమైనదో చూడండి. ముగింపులో హెబ్రీ పత్రిక 9:26, మీ దృష్టికి తెస్తాను. "యేసుక్రీస్తు యుగముల సమాప్తియందు తనను తానే బలిగా అర్పించుకొనుట వలన పాపనివారణ చేయుటకు ప్రత్యక్షపరచబడ్డాడు. యేసుక్రీస్తు అనేకుల పాపాలను భరించటానికి ఒక్కసారే అర్పించబడి, తనకోసం కనిపెట్టుకొని ఉండేవారి రక్షణ నిమిత్తం పాపము లేకుండ రెండోసారి ప్రత్యక్షమౌతాడు. ఇది విమోచన రహస్యం.

సోదరీ సోదరులారా ! ఈరోజు మీరు విన్న సందేశం విమోచన దీని సారాంశం యేసుక్రీస్తే. ఎఫెసి 1:7 దేవుని కృపా మహాదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తం వలన మనకు విమోచనము.

ప్రియ పాఠకులారా ! దేవుని వాక్యము మనలను మరొకసారి మేల్కొల్పబోతోంది. మన పాఠకులందరూ వాక్యాశీర్వాదాలు మెండుగా అనుభవించాలని మా ఆకాంక్ష. ఇప్పుడు మనం నిర్గమకాండం 12 అధ్యాయం 37వ వచనం నుండి చూడబోతున్నాం

ఇశ్రాయేలీయులలో జ్యేష్ఠకుమారులందరు దేవునికి ప్రతిష్ఠించబడినవారు. ఇశ్రాయేలీయులు దేవుని నడుపుదల చొప్పున ఏతాముకు ప్రయాణం చేస్తారు. ఈలోపుగా జరిగిన సంఘటనలు చదవండి. అప్పుడు ఇశ్రాయేలీయులు రామసేసు నుండి సుక్కోతుకు ప్రయాణమై పోయారు. పిల్లలుగాక కాల్బలము ఆరు లక్షల వీరులు. వారితో కూడ అనేకులైన అన్యజనుల సమూహము, గొర్రెలు, ఎద్దులు మొదలైన పెద్ద పశువుల మందలు వారితో కూడ బయలు దేరటం ఒక విశేషం. ఈజిప్టులో నుండి తెచ్చిన పిండిముద్దతో

వారు పొంగని రొట్టెలు చేసి కాల్చారు. వారు ఈజిప్టులో నుండి వెళ్ళగొట్టబడ్డారు. వారిని తరిమేశారు. వారు తడవు చేయలేదు. గనుక పిండి పులిసి ఉండలేదు. పులవటానికి కొంత సమయం పట్టుతుంది. గదా ! వారు మరొక ఆహారం తమకోసం సిద్ధపరచుకొని ఉండలేదు. పొంగని రొట్టెలు మాత్రమే తినాలి. మరో ఆహారం లేదు. ఇశ్రాయేలాయులు ఈజిప్టులో నివజించిన కాలము 430 సంవత్సరాలు. అనగా అబ్రహాము నుండి మోషే వరకు గడచిన వాగ్ధానకాలం మొత్తం 430 సంవత్సరాలు. ఆ నాలుగు వందల ముప్పై సంవత్సరాలు గడిచిన తరువాత జరిగిన దేమనగా ఆ దినమందే యెహోవా సేనలన్నీ ఈ జిప్టు దేశంలోనుండి బయలుదేరిపోయాయి. ఆయన ఈజిప్టు దేశములోనుండి వారిని బయటికి ఉప్పించనందుకు ఇరి యెహోవాకు ఆచరింపతగిన రాత్రి. ఇశ్రాయేలీయులందరు తమతమ తదాలలో యెహోవాకు ఆచరింపటగిన రాత్రి ఇదే. యెహోవా మోషే అహరోనులతో అన్నాడు. "ఇది పస్కా పండుగను గూర్చిన కట్టడ, అన్యుడు దానిని తినకూడదు. గాని వెండితో కొనబడిన దాసుడు సున్నతి పొందిన వాడైతే దానిని తినవచ్చు. పరదేశి అనగా పరాయివాడు, కూలికి వచ్చిన దాసుడు దానిని తినకూడదు. మీరు ఒక్క ఇంటిలోనే దానిని తినాలి. దాని మాంసములో కొంచెమైనా ఇంటిలో నుండి బయటికి తీసికొని పోకూడదు. దానిలో ఒక ఎముకనైనా మీరు విరువకూడదు. ఇశ్రాయేలీయుల సర్వసమాజము ఈ పండుగను ఆచరించాలి. నీ యొద్ద నివసించే పరాయి దేశస్తుడు పస్కాను ఆచరించగోరిన యెడల అతనికి కలిగిన ప్రతి మగపిల్లవాడు సున్నతి పొందాలి. తరువాత అతడు సమాజములో చేరి దానిని ఆచరించవచ్చు. అట్టివాడు మా దేశములో పుట్టిన వానితో అనగా స్వదేశీయునితో సమానము. సున్నతి పొందని వాడు దానిని తినకూడదు. స్వదేశస్తునికి మీలో నివసించే పరాయి దేశస్తుడికి దీనిని గూర్చి ఒకటే విధి ఉండాలి. ఈ విధంగా దేవుడు ఆజ్ఞాపించాడు. ఇశ్రాయేలీయులందరూ ఆలాగే చేశారు. అనగా యెహోవా మోషే అహరోనులకు ఆజ్ఞాపించినట్లే వీరు చేశారు. యెహోవా ఇశ్రాయేలీయులను వారి వారి సమూహముల చొప్పున ఆనాడే ఈజిప్టు దేశములో నుండి వెలుపలికి రప్పించాడు.

గమనించాలి. మోషే నుండి యేసుక్రీస్తు వరకు ధర్మశాస్త్ర యుగం ప్రవర్తిల్లింది. క్రీస్తునుండి కృపాయుగం మొదలైంది. ఇశ్రాయేలీయులు సీనాయి ప్రాంతం వరకు మూడు నెలలు ప్రయాణం చేశారు. రామసేసు నుండి సుక్కోతు వరకు వచ్చారు. వారితో పాటు అన్యజనుల సమూహం బయలు దేరింది. వీరు మిశ్రిత జనాంగం. కలగాపులగం గుంపు. అబ్రహాము నుండి మోషే వరకు వాగ్ధాన యుగం 430 సంవత్సరాలు. గలతి 3:17. నాలుగు వందలముప్పై సంవత్సరములైన తరువాత ధర్మశాస్త్రము వచ్చింది. ధర్మశాస్త్రానికి ముందు వాగ్ధానకాలం. అది వాగ్ధాన యుగం. ఇందులో ఒక రహస్యం ఉంది. తెలుసుకోండి.

ఇశ్రాయేలు ప్రజలు సరిగా అబ్రహాముకు 75 ఏండ్ల వయస్సు ఉన్నప్పుడు మొదలుకొని వారు ఈజిప్టును వదిలేటంత వరకు 430 సంవత్సరాలు పట్టింది. ఈ కాలమంతా వారు మెసపోటేమియా, సిరియా, కనాను, ఫిలిష్తియా, ఈజిప్టు మొదలైన ప్రదేశాలలో ఉన్నారు. అయితే వీరు ఈజిప్టులో ఉన్నది 215 సంవత్సరాలు మాత్రమే. 430 సంవత్సరాలలో ఇది సగం కాలము మాత్రమే. ఆదికాండం 15:13 చూడండి. దేవుడు స్వయంగా చెప్పాడు. నీ సంతతివారు తమదికాని విదేశమందు నివసించి ఆ దేశపు వారికి దాసులై ఉంటారు. అనగా అబ్రహాము సంతతి నాలుగు శతాబ్దాలు ప్రవాసంలో ఉంటారు. వీరిని దాస్యంలో ఉంచినందుకు ఈజిప్టును దేవుడు శిక్షిస్తాడు. వీరు ఈజిప్టు నుండి నాలుగు తరాల తరువాత వస్తారు. ఈ ప్రవచనం ఇశ్రాయేలీయులు కనానులో ప్రవేశించినప్పుడు నెరవేరింది. మోషే యెహోషువలు ప్రజలను నడిపించారు. 400 వందల సంవత్సరాలు అని అపోకా. 7:6లో స్తెపను తన ప్రసంగంలో పేర్కొన్నాడు. అనగా ఇస్సాకు పాలువిడిచిన సంవత్సరం ఇష్మాయేలును బహిష్కరించిన సంవత్సరం నుండి లెక్కిస్తే 400 సంవత్సరాలు అవుతుంది. ఇస్సాకు 5 సంవత్సరాల వయస్సు అప్పుడు అతడు పుట్టక ముందు 25 సంవత్సరాలు కలిపితే 30 సంవత్సరాలు. మళ్ళీ చెప్తాను. అబ్రహాముకు 75 ఏండ్లవయస్సు. ఇస్సాకు పుట్టేటప్పటికి 100 ఏండ్ల వయస్సు ఇస్సాకు పాలువిడిచినప్పటి నుండి లెక్కిస్తే మొత్తం 400 సంవత్సరాలు. సోదరీ సోదరులారా ! గ్రహించండి. అబ్రహాము ప్రవాసి అని గుర్తించబడింది మొదలుకొని ఇశ్రాయేలీయులు ఈజిప్టును విడిచిపెట్టేటప్పటికి సరిగా 430 సంవత్సరాలు అవుతుంది. అబ్రహాము అప్పటికి 430 సంవత్సరాల కిందటనే అబీబ్ నెల 15వ తేది బయలు దేరాడని పాఠకులు గ్రహించాలి.

(ఇంకా ఉంది)

పొరుగువారి కోసం...

# సద్గురువు



(గత సంచిక తరువాత)

యేసు శత్రువులు ఆయన చెప్పినదేమిటో స్పష్టంగా గ్రహించారు. వారి సిద్ధాంతాల ప్రకారంగా "నేను దేవుణ్ణి" అని ఎవడైనా చెప్పుకుంటే ఘోరపాపం చేస్తున్నాడని కూడా వారికి బాగా తెలుసు. యేసు చేసిన నేరమిదే అన్నారు వారంతా. యేసు వారిని ఆ విధంగా ఆలోచించనిచ్చాడు. దీనికోసం వారు తనను చంపేలా చేసుకున్నాడు. వారి అభిప్రాయాన్ని దిద్దడానికి ప్రయత్నం చేయలేదన్నమాట.

## ఆయన శిష్యులకు తెలిసింది

యేసు పరలోకం నుంచి వచ్చిన దేవుడని ఆయన శిష్యులకు బాగా తెలుసు. యేసు ఈ విషయంలో తన శిష్యుల అభిప్రాయాన్ని, నమ్మకాన్నీ ఎన్నడూ దిద్దలేదు. శిష్యులు అలా నమ్ముతుంటే, వారి విశ్వాసంలో ఎంతో ప్రోత్సాహించాడు కూడా. పేతురు ఆ శిష్యులలో ఒకడు. ఒక రోజు అతడు అన్నాడు గదా, "నీవు అభిషిక్తుడవే! సజీవుడైన దేవుని కుమారుడవే". దేవుడే నీకిది వెల్లడి చేశాడని యేసు అన్నాడు.

శిష్యులలో తోమా మరొకడు. క్రీస్తు చనిపోయి తిరిగి బ్రతికి వచ్చాక, ఆయనను ఆరాధిస్తూ తోమా "నా ప్రభూ, నా దేవా" అన్నాడు. యేసుప్రభువు తోమా చెప్పిన మాటలను దిద్దలేదు. పైగా ఇలా అన్నాడు: "నీవు నన్ను చూచి నమ్ముతున్నావు. చూడకుండానే నమ్మేవారు ధన్యులు." యోహాను తాను రాసిన శుభవార్త ప్రారంభంలో యేసును "వాక్కు" అని పేర్కొన్నాడు. "ఆదిలో వాక్కు ఉన్నాడు. వాక్కు దేవునితో ఉన్నాడు. వాక్కు దేవుడే. ఆయన ఆదిలో దేవునితో కూడా ఉన్నాడు. సమస్తం ఆయన మూలంగానే కలిగింది... వాక్కు శరీరి అయ్యాడు. ఆయన కృపాసత్యాలతో నిండినవాడై కొంత కాలం మన మధ్య ఉన్నాడు. మేము ఆయన మహత్తును చూశాం. ఆ మహత్తు తండ్రి యొక్క ఒకే ఒక కుమారునిది." ఇక్కడ ఈ సత్యం స్పష్టంగా ఉంది. యేసు ఈ లోకానికి రాకముందు దేవుడై ఉన్నాడు. భూమి మీద ఆయన దేవుని అవతారం. క్రీస్తును గురించి బైబిలులో రాసివున్న అనేక వచనాలలో కూడా ఇదే భావం ఉంది. "ఎందుకంటే మనకు శిశువు కలిగాడు, మనకు కుమారుడు ప్రసాదించబడ్డాడు. ఆయన భుజాలమీద రాజ్యభారం ఉంది. ఆయన ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలాఢ్యుడైన దేవుడు, అనంత యుగాలకు తండ్రి, శాంతికర్త అంటారు."

యేసు శిష్యులలో ఒకడైన పౌలు ఇలా తేటగా రాశాడు "మన గొప్ప దేవుడు రక్షకుడూ అయిన యేసుక్రీస్తు." హెబ్రియులకు రాసిన లేఖలో రచయిత దేవుడు తన కుమారుడైన యేసుతో ఈ విధంగా అన్నట్లు రాశాడు. "దేవా! నీ సింహాసనం శాశ్వతంగా ఉంటుంది." యేసుక్రీస్తు దేవుని అవతారమే గనుక అయి ఉండకపోతే తాను దేవుణ్ణి అని శిష్యులకు నేర్పి ఉండేవాడు కాదు.

## యేసు ఆరాధన పొందాడు

యేసు దేవుడు. ఇది ఆయనకు తెలుసు. ఈ సత్యాన్ని మరో విధంగా ఆయన వెల్లడి చేశాడు. ఇతరులచేత ఆయన ఆరాధన పొందాడు. శుభవార్తలలో అనేక రకాలైన ప్రజలు క్రీస్తును ఆరాధించినట్లు కనబడుతుంది. ఒక కుష్ఠరోగి ఆయనను ఆరాధించాడు. ఒక అధిపతి ఆయనను ఆరాధించాడు. మరో చోట ఓ స్త్రీ ఆయనను ఆరాధించింది. ఆయన శిష్యులు ఆయన్ను ఆరాధించారు.

కొన్ని దేశాలలో ప్రజలు పూజించే వస్తువులు కుప్పలు

తెప్పలుగా ఉంటాయి. అలాంటి దేశాలలో యేసును ఆరాధించడమనేది ఏమీ ఆశ్చర్యం అనిపించకపోవచ్చు. కానీ ఒక విషయాన్ని మనం గ్రహించాలి. యేసు నివసించింది. ఇశ్రాయేలు దేశం. ఆ దేశంలో ఏది పడితే అది పూజించరు. ఆ దేశ ప్రజలు సృష్టికర్త అయిన దేవుణ్ణి మాత్రమే ఆరాధించేవాళ్ళు. మరి దేన్నీ మరెవరినీ ఆరాధించేకూడదనే శాసనం ఉంది. ఒకసారి యేసు ఇలా అన్నాడు: "నీ ప్రభువైన దేవుణ్ణే ఆరాధించాలి. ఆయనకు మాత్రమే సేవ చేయాలి." చాలా సార్లు యేసుప్రభువు బైబిలులోని మొదటి భాగాన్ని (పాత ఒడంబడిక లేక పాత నిబంధన) దేవుని వాక్కు అంటూ దాన్ని ఘనపరచాడు. దానిలో ఒకే స్వరం అంతటా మారుమ్రోగుతుంది – సజీవుడైన సత్య ఏక దేవుణ్ణి తప్ప దేనినీ, ఎవరినీ ఆరాధించకూడదు.

బైబిలులోని గురువుల్లో గానీ ప్రవక్తల్లో గానీ ఆరాధన పొందాలని కోరినవారెవరూ లేరు. అలాంటి వారిని ఆరాధించేవారెవరూ లేరు. ఆరాధన అనేది మనిషి ఊహించరాని ఘనత అని దేవుని ప్రజలందరికీ తెలిసిన విషయం. అంతటి ధైర్యానికి ఎవరూ ఒడిగట్టలేదు. కానీ యేసు అలా కాదు. ఆరాధనను ఆయన అంగీకరించాడు. తనకు ఆరాధన తగినదనీ తాను పాత్రుడైన దేవుణ్ణనీ ఆయనకు బాగా తెలుసునని దీన్ని బట్టి మనం గుర్తించగలం. తాను దేవుణ్ణి అని యేసు చెప్పుకున్నాడు. దేవుడు అన్నట్లు ఆయన సృష్టికర్త, పోషించేవాడు, ప్రపంచాలను పరిపాలించేవాడని భావం. ఆయన తప్ప మరి ఎవడైనా సరే, భూమిమీద బ్రతికే ఏ మనిషైనా సరే, సృష్టించబడినవాడే. యేసుక్రీసైతేఅయితే శాశ్వతుడు. మనం మానవమాత్రులం. యేసు దేవమానవుడు.

## దేవుడెలా ఉంటాడు?

ఇవి దేవుని గురించి యేసుప్రభువు వెలిబుచ్చిన సత్యాలు. దేవుణ్ణి గురించి కొన్ని విషయాలు సత్యములు. వీటికి వ్యతిరేకమైనవి సత్యములు కావని స్పష్టమే. యేసుప్రభువు నేర్పిన సత్యాలను ఒకే దీర్ఘ వాక్యంలో ఇలా చెప్పవచ్చు: దేవుడు ఆత్మ, పవిత్రుడూ న్యాయవంతుడూ అయిన తండ్రిలాంటివాడు. శాశ్వతుడూ అనంతుడూ అయిన సృష్టికర్త, విశ్వానికి సంరక్షకుడు, పరిపాలకుడు, మానవ జాతికి తనను తాను యేసుక్రీస్తులో వెల్లడి చేసుకున్నవాడు, మనుషులు తనను తెలుసుకోవలనీ తనను ఆత్మపూర్వకంగా సత్యంలో ప్రేమించాలనీ వారికోసం ప్రేమతో వెదకుతున్నవాడు. దేవుని గురించి ఇంతకంటే ఉన్నతమైన ఆలోచన మరొకటి ఉంటుందని నేననుకోను. దేవుని గురించి ఎంతో అర్థంతో కూడిన మూడు క్లుప్త సత్యాలు బైబిలులో కనిపిస్తున్నాయి.

## వెలుగు, ప్రేమ, జీవం

"దేవుడు వెలుగు. ఆయనలో చీకటి అంటూ ఏమీ లేదు." ఇది ప్రకృతి సంబంధమైన వెలుగు కాదు. ఇది పవిత్ర తేజస్సు, సత్యం, మహా వైభవం. "దేవుని ప్రేమ. దేవుడు ప్రేమస్వరూపి గనుక ప్రేమతో చూడనివాడు దేవుణ్ణి ఎరుగనివాడే." ఇది కూడా శరీరసంబంధమైన ప్రేమ కాదు, మానవ ప్రేమ కాదు. ఇది సంపూర్ణ వాత్సల్యత, దయ, కరుణ, కృపతో కూడిన ప్రేమ. సృష్టి అంతటి ఉన్నతమైన క్షమాన్ని కోరుకొనే ప్రేమ. దేవుడు శాశ్వత జీవం. "ఆయనే నిజమైన దేవుడూ, శాశ్వత జీవమూ." ఈ జీవం చెట్లు చేమలది కాదు. జంతువులలోది కాదు. మానవ జీవమూ కాదు. ఈ జీవం స్వయంగా ఉనికి గలది, నిత్యమైనది, ఆది అంతాలు లేనిది. దేవుని స్వభావాన్ని గురించి తిరిగి ఇలాగు నొక్కి చెప్పవచ్చు. ఆయన తన స్వరూపాన్ని యేసుక్రీస్తులో కనుపరచుకొన్నాడు. యేసుక్రీస్తు పరలోకం నుంచి వచ్చాడు. ఆయన దేవుడే. ఆయనకు దేవుడెలా ఉంటాడో నిశ్చయంగా తెలుసు. దేవుని గురించిన అనేక సత్యాలను ఆయన మనకు తెలియజేశాడు. కొందరు దేవుని గురించి "నేతి, నేతి" అంటారు ("ఇది కాదు, ఇది కాదు"). అంటే దేవుడు ఇలా ఉంటాడు, అలా ఉంటాడు అని చెప్పలేమంటారు. దేవునిలో గుణాలు లేవంటారు. కానీ దేవుడైన యేసుక్రీస్తు అలా చెప్పలేదు. మనం దేవుని గురించిన సత్యాలను ఎన్నో తెలుసుకోగలమని ఆయన నేర్పాడు. దేవుడు "సచ్చిదానంద" స్వరూపం అనడమే కాదు. అంతకు మించిన విషయాలు కూడా మనం తెలుసుకోగలం.

అన్ని లోకాలకు సృష్టికర్త, పరమాత్ముడు అయిన దేవుడు భూమికి దిగివచ్చాడు. స్వయం ప్రకాశమూర్తి, అమరుడు, సర్వాతీతుడు అయిన దేవుడు క్రీస్తులో ప్రత్యక్షమయ్యాడు. ఎంతో ప్రేమ, కనికరాలు ఉన్న ఒక వేదాంతి దేవుణ్ని ఉపాధ్యాయుడుగా ఆలోచిస్తూ చేసిన ప్రార్థన రాసి ఉంది. "నేను అన్వేషించే గురువు సృష్టికర్త, స్థితికర్త, సర్వజగత్తుకూ శాసన కర్త. నా భావనలోని ఆదర్శ ఆచార్యోత్తముడు దేవుని ప్రత్యక్షత, సాక్షాత్తు దేవుడు. నా దార్శనిక మూర్తి అయిన ఆ ఆచార్యునికి వినయంతో నమస్కరిస్తున్నాను."

(ఇంకా ఉంది)

## డిశంబర్ గళ్ళ నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ✠ | 2 | | | 3 | ✠ | 4 | 5 |
| | ✠ | 6 | ✠ | ✠ | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 7 | | | ✠ | 8 | | | ✠ | |
| 9 | | ✠ | ✠ | 10 | | ✠ | ✠ | 11 | |
| ✠ | | 12 | ✠ | | ✠ | ✠ | ✠ | 13 | |
| ✠ | 14 | | | ✠ | ✠ | ✠ | 15 | | |
| 16 | ✠ | | ✠ | 17 | | | ✠ | ✠ | |
| | ✠ | ✠ | 18 | | ✠ | ✠ | ✠ | 19 | ✠ |
| 20 | | | ✠ | ✠ | 21 | | 22 | | |
| | ✠ | ✠ | ✠ | 23 | | ✠ | | | ✠ |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.

2. పూర్తిచేసిన గ.ను.క. లు జనవరి 20లోపు, ఇతర రాష్ట్రాలవారు పత్రిక అందిన వారంలోగా మాకందేటట్లు పంపాలి.

పూర్తి చేసి పంపిన వారి పేరు.........................

స్పందన కోడ్ నంబరు ................................


**అడ్డం:**

1. భూమిమీద సుఖముగా జీవించి భోగాసక్తులై - - దినమునందు మీ హృదయములను పోషించుకొంటిరి (యాకోబు)
2. దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు - - - గా ఉండును (3యోహాను)
4. పరలోక రాజ్యము - - త్కారముగా పట్టబడుచున్నది. (మత్తయి)
7. ఆకాశమునుండి నక్షత్రములు - - - (మార్కు)
8. వీటిలాగా వివేకంగా ఉండాలి. '- - -'
9. యోబు భక్తుని ఊరు.
10. గడ్డి ఎండును. దాని పువ్వు - - ను. (1పేతురు)
11. - - మార వసియించు నా హృదయాంతరంగమున. ప్రియ యేసు నిర్మించితివి (పాట)
13. - - పౌర స్థితి పరలోకమందున్నది.
14. నా ప్రాణమా ఆయన చేసిన మేలులను మ - - - ము (తలక్రిందులు)
15. గ్లోరి.
17. విశ్రాంతి దినమున పంట - - - బడి వెళ్లుచుండగా..
18. - - పడుడిగాని పాపము చేయకుడి.
20. నీ - - - నీవు చాచుదువు. వేరొకడు నీ నడుము కట్టి నీకిష్టము కాని చోటికి నిన్ను మోసుకొని పోవును (పేతురుతో యేసు)
21. మనుష్య - - - - - తలవాల్చుకొనుటకైనను స్థలము లేదు.
23. యవ్వనకాలమున - - మోయుట నరునికి మేలు.

**నిలువు:**

1. సూర్యుడుదయించి - - గాలి కొట్టి గడ్డిని మాడ్చివేయగా (యాకోబు)
3. ఆయన పొందిన - - - లచేత స్వస్థత.
5. దైవభక్తి - - - - - - - - కొను మనుష్యుల వ్యర్థ వివాదములును కలుగుచున్నది. (1 తిమోతి)
6. నొవహు ఓడకు లోపల, వెలపట ఇది పూయబడినది. - -
7. యేసు ప్రభువు - - - - రాజు.
8. మెదటి పునరుత్థానములో - - గలవారు ధన్యులు, పరిశుద్ధులు (ప్రకటన)
10. కేఫా, అంటే '- -'
11. మీ పాపములు రక్తమువలె ఎర్రనివైనను - - - వలె తెల్లనివగును. (యెషయా) (తలక్రిందులు)
12. దేనారమునకు మూడు సేర్ల - - - లనియు, నూనెను ద్రాక్షరసమును పాడుచేయవద్దనియు, ఆ నాలుగు జీవుల మద్య ఒక స్వరము పలికినట్టు నాకు వినబడెను.
16. ఏడు నక్షత్రములు తన - - - - పట్టుకొని..(ప్రకటన)
17. యెరుషలేము గుమ్మాల్లో ఒక దానికి ఈ జలచరము పేరు. అది వాడుక భాషలో.
19. తాము - - - లో నుండి లంగరులు వేయబోవునట్లుగా సముద్రములో పడవ దింపి వేసిరి. (అపో॥కా 27)
20. మీరు జీవవాక్యమును - - పట్టుకొని లోకముందు జ్యోతుల వలె కనబడుచున్నారు.
22. స్తెఫనును రాళ్లు - - చంపిరి.

# మీరు తప్పక వినాల్సిన ఆధ్యాత్మిక భక్తిగీతాలు




1) భజరే మానస ప్రభుచరణం 2) సీయోను గీతాలు
3) దేవగానాలు - 1 4) దేవగానాలు - 2
5) విజయ గీతాలు 6) నవజీవన రాగమాలిక
7) నాతిచరామి 8) ప్రత్యూష పవనాలు



## ప్రసంగాలు



1) ఆచార్య ఆరార్కే, డా॥ దేవ గారి టి.వి. ప్రోగ్రామ్ వి.సి.డి., డి.వి.డిలు.

2) ఆరార్కేగారి యెషయ గ్రంథ వ్యాఖ్యానం వి.సి.డి., డి.వి.డిలు.

మరిన్ని వివరాలకు

స్పందన, పోస్ట్ బాక్స్ 415, విజయవాడ - 2.
ఫోన్: 2456547, సెల్: 9346616347

Anil World Evangelism presents

# యేసు క్రీస్తు ఆశీర్వాద పండుగలు

జనవరి 30,31, ఫిబ్రవరి 1 శుక్ర, శని, ఆది వారాలలో సా॥ 6గం.

## పి.డబ్ల్యు.డి గ్రౌండ్స్, విజయవాడ



దైవజనులు
అనిల్ కుమార్ గారు
(అంతర్జాతీయ సువార్తికులు)

వీనుల విందైన సంగీతం - మీ ఆత్మలను ఆశీర్వదించి,
చైతన్యం కలిగించే శక్తిభరిత ఆధ్యాత్మిక సందేశాలు
దైవజనులు బ్రదర్.యం. అనిల్ కుమార్ గారు అందించి,
రోగుల స్వస్థత కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు



Regd. No. PMG/VJ/13-20-3
RNI NO. 32106/76
Licenced to post without pre-payment. Memo No. Tech 31. Pre-pymt/Spandana dtd at VJA-10. Dt.8-3-2006